

16లో...

# చలి షురూ..

పడిపోతున్న ఉష్ణోగ్రతలు

కమ్ముతున్న పొగమంచు

రానున్న రోజుల్లో మరింత చలి తీవ్రత

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 26, అక్టోబర్ 2022 | 16 పేజీలు

# పాక్షిక సూర్య గ్రహణం

- మూతబడిన రామాలయం
- నేటి ఉదయం నుండి యథావిధిగా దర్శనాలు
- ఆలయాలు బంద్
- 22ఏళ్ళ తర్వాత కనువిందు చేసిన సూర్యగ్రహణం
- ఆసక్తిగా వీక్షించిన ప్రజలు



8లో...

# దేదీప్యమానంగా దివ్వెల పండుగ

దీపకాంతులతో కళకళలాడిన ముంగిళ్లు

మోగిన టపాసుల మోత

వైభవంగా లక్ష్మీపూజ


వివరాలు లోపలి పేజీల్లో


దీపావళి వేడుకల్లో పోలీస్ కమిషనర్ దంపతులు




# రోడ్డు రవాణా శాఖలో.. అక్రమాలు

## ఆ ఇరువురిదే పెత్తనం.. పేరుకే అధికారి ..

2 లో..

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం రవాణా శాఖ కార్యాలయం పూర్తి అవినీతి ఆరోపణలకు నిలయంగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారి వాహనాలకు పర్మిట్‌లను, వాహనదారులకు లైసెన్స్‌లను మంజూరు చేయడం కొరకే నియమించినట్లు విధులు నిర్వహించడం జరుగుతుందని, ఈ విధులలో కూడా ఇరువురు ప్రైవేటు వ్యక్తులను నియమించుకుని వారి ద్వారా వసూళ్ళు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయంలో ఏ పని జరగాలన్నా ఆ ఇరువురిని కలిస్తే పనైపోయినట్లేనని, వారి కలిసిన తరువాతే తన వద్దకు రావాలని స్వాయాన అధికారే చెప్పడం బట్టి ఏజెంట్‌ల వ్యవస్థ ద్వారా కార్యాలయం ఏ విధంగా పనిచేస్తుందో అర్థం చేసుకోవచ్చు.

- భద్రాద్రిలో రైట్ రైట్.. పాల్వంచలో ముడుపుల వసూళ్ళు
- నాగారం కేంద్రంగా లక్షల్లో వసూలు...?
- ఓవర్‌లోడ్‌తో అస్తవ్యస్తంగా మారిన రోడ్లు



# పేటలో బంగారం మాఫియా

2 లో..

- నిబంధనలకు విరుద్ధంగా రూ.కోట్ల వ్యాపారం
- కుటీర పరిశ్రమల్లో దందాయిజం
- అనధికార రిఫైనరీలతో నకిలీ హాల్‌మార్క్‌లు
- నిద్రపోతున్న నియంత్రణా వ్యవస్థ

అశ్వారావుపేట-ప్రభాతవార్త

అశ్వారావుపేటలో దొంగ బంగారం వ్యాపారం అవిఘ్నంగా సాగుతున్నది. దశాబ్దాల తరబడి కొందరు సిండికేట్‌గా ఈ దందాని విశృంఖలంగా నడిపిస్తున్నారు. "సేకరణ, ఆభరణ తయారి, ప్రిపరేషన్ లేదా రిపేర్, రవాణా" తదితర అంశాలపై పర్యవేక్షణ కోసం భారతీయ బంగారం నియంత్రణ చట్టం( ఇండియన్ గోల్డ్ కంట్రోల్ ఏక్ట్)-1968 ప్రకారం మొత్తం 16 ఛాప్టర్లకింద విధివిధానాలను రూపొందించి

# ప్రాణం తీసిన 'సిగరెట్'

- దీపావళి నాడు గూడెంలో దారుణహత్య
- సిమెంట్ ఇటుకతో దాడి చేసిన స్నేహితుడు
- కొట్టి చంపిన జగడం సాయి
- రిమాండ్‌కు వెళ్లి వచ్చినా తీరుమారని వైనం
- రౌడీషీట్ ఓపెన్ చేసిన పోలీసులు.?
- పోలీసుల అదుపులో నిందితుడు
- బెల్టు షాపుల్లో ఎనీ టైం మద్యం...
- గంజాయి మత్తులో తూలుతున్న యువత
- కఠిన నిబంధనలు విధిస్తేనే వారు మారుతారంటున్న ప్రజలు

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 25 – ప్రభాతవార్త: వారిద్దరు మంచి స్నేహితులు... ఎక్కడికి వెళ్లినా కలిసే వెళ్తారు. ఏ గొడవ జరిగిన ఇద్దరు ఒకరితరపున ఒకరు మాట్లాడతారు. ఒకరికి మరొకరు అండగా


2లో..

మృతుడు సందీప్ అలియాస్ బాబీ


5లో...

## పిచ్చికుక్కల స్వైర విహారం

15 మేక పిల్లలు మృతి

# రెబ్బవరంలో దారుణం

తమ్ముడిని హతమార్చిన అన్న

వివాహేతర సంబంధమే కారణం


8లో..

నరేష్ (ఫైల్ ఫొటో)

వైరా, అక్టోబర్25, ప్రభాతవార్త: వైరా మండలం రెబ్బవరం గ్రామంలో వివాహేతర సంబంధం ఓ ప్రాణాన్ని బలిగొంది. రక్తం పంచుకొని పుట్టిన తమ్ముడిని అన్న గొడ్డలితో అతి దారుణంగా చంపాడు. తన భార్యతో తమ్ముడు వివాహేతర

# రోడ్డు రవాణా శాఖలో అక్రమాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టడానికి ఆన్‌లైన్ విధానాలను ప్రవేశపెట్టి పారదర్శక పాలన అందించాలని, అనేక ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేస్తుంది. ఇటీవల కాలంలో రవాణా శాఖలో కూడా ఆన్‌లైన్ ద్వారా లైసెన్స్‌లకు నేరుగా ఆన్‌లైన్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని ఇటువంటి ఏజెన్సీ వ్యవస్థ లేకుండా సేవలు పొందే విధంగా ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. కానీ ఆన్‌లైన్ ద్వారా స్లాట్‌బుక్‌చేసుకుని ఆ సమయానికి కార్యాలయంనకు తగు పత్రాలను తీసుకుని వచ్చిన వాహనదారులకు రకరకాల నిబంధనలకు నిరాకరిస్తూ పలు దఫాలుగా కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని, ఇంతటి ఇబ్బందులుపడే కన్నా దళారీ వ్యవస్థనే నమ్ముకుంటే వెంటనే పని అవుతుందని చివరకుపాత విధానాన్నే అవలంభించేవిధంగా అధికారులు ప్రేరేపిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

**–ఆ ఇరువురిదే పెత్తనం .. పేరుకే అధికారి ..**

భద్రాచలం రవాణా శాఖ కార్యాలయంలో సంవత్స రాల తరబడి పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులు ఇరువురు కార్యాలయ సిబ్బందిని, అధికారులను శాసి స్తూ.. వారి కన్నుసన్నల్లో కార్యాలయాన్ని నడిపి స్తున్నా రని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎటువంటి అనుభవం లేకపోయినా, అర్హత లేకపోయినా ఈ ఇరువురిలో ఎవరో ఒకరిని కలిసి ప్రసన్నం చేసుకున్న ట్లయితే కార్యాలయంలో ఎటువంటి పనైనా అయిపో యినట్లే అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. లైసెన్స్‌ల నుండి వాహనాలపై విధించి చలానాలు సైతం వీరు చెప్పిన విధంగానే ఈ కార్యాలయ సంబంధిత అధికా రులు విధి స్తారని, ముడుపులు సైతం వీరి ద్వారానే కార్యాలయ సిబ్బందికి ముడతాయనే ఆరోపణలు ఉన్నాయి.

**–భద్రాద్రిలో రైట్ రైట్ .. పాల్వంచలో ముడుపుల వసూళ్ళు**

మూడు రాష్ట్రాలకు సరిహద్దుగా ఉన్న భద్రాచలం మీదుగా నిత్యం పదుల సంఖ్యలో భారీ వాహనాలు నిబంధనలకు విరుద్ధంగా అధిక బరువుతో ప్రయాణిస్తూ ఉంటాయి. నేరుగా భద్రాచలం రవాణా శాఖ కార్యాలయం మీదుగా ఈ వాహనాలు ఓవర్‌లోడ్‌తో ప్రయాణిస్తున్నా కళ్ళుండి చూడలేని కబోధిలా, వారికి సంబంధం లేనట్లుగా అటువైపు తలెత్తికూడా చూడరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడ పనిచేసే అధికారి పాల్వంచ మండలం నాగారం వద్ద వాహనాల తనిఖీ కేంద్రంలో అదనపు బాధ్యతలు నిర్వహించడం వలన భద్రాద్రి, మణుగూరు నుండి, బూర్గంపహాడ్ మండలం మీదుగా వెళ్ళే ఓవర్‌లోడ్ వాహనాల నుండి ఒక లారీకి చక్రాలను బట్టి రూ.2వేల నుండి రూ.10వేలు వరకు వసూలు చేస్తున్నట్లు ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ రోడ్డు ద్వారా నిత్యం ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వందలాది భారీ వాహనాలు ఓవర్‌లోడ్‌తో భద్రాచలం మీదుగా పాల్వంచ మండలం నాగారం చెక్‌పోస్టు ద్వారా ప్రయాణిస్తూ ఉంటాయి. ఇట్టి వాహనాలకు భద్రాచలంలో ఎటువంటి తనిఖీలు నిర్వహించకుండా నాగారం చెక్‌పోస్టు వద్ద భారీ స్థాయిలో ముడుపులు తీసుకుని విడిచిపెడుతున్నట్లు ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. అంతేకాకుండా పినపాక, మణుగూరు, దుమ్ముగూడెం, వెంకటాపురం, చర్ల మండలాలలోని ఇసుక ర్యాంపుల నుండి అధిక బరువుతో నిబంధనలకు తిలోధకాలు పలుకుతూ వందలాది సంఖ్యలో లారీలు ఈ తనిఖీ కేంద్రం మీదుగా ప్రయాణిస్తున్నాయి. అట్టి లారీల నుండి రూ.2వేల నుండి రూ.10వేల వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఓవర్‌లోడ్‌తో వెళ్ళే వాహనాలను చెక్ చేసి వాటిపై జరిమానా విధించి ప్రభుత్వ ఖజానాకు సహకరించాల్సి న అధికారులే సొంత స్వలాభం కోసం రవాణా శాఖను జేబు సంస్థగా మార్చుకుని కోట్లాది రూపాయలు అక్రమార్జన వెనకేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇట్టి అక్రమార్జనలకు పూనుకుంటున్న అధికారులపై ఉన్నతస్థాయి అధికారులు విచారణ చేపడితే అనేక నిజాలు వెలుగు చూస్తాయని ప్రజాసంఘాలు కోరుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారతదేశ వ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా రోడ్లుకు వేలాది కోట్లు వెచ్చించి ప్రజలు ప్రజా రవాణాకు సహకరిస్తుంటే ఈ అధికారుల కాసుల కక్కుర్తితో అధిక లోడ్‌లతో భారీ వాహనాలను ప్రోత్సహిస్తూ రోడ్డు నిర్మించిన అనతికాలంలోనే ధ్వంసం అవుతున్నాయని, వీటి వలన అనేక ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయని, ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

# పేటలో బంగారం మాఫియా

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉంచారు. విధిగా ఆ చట్టపరిధికి లోబడి మాత్రమే వ్యాపారులు పనిచేయాలి. ఇందుకోసం దేశరాజధాని మొదలు దేశంలోని ఏ సందుల్లోనైనా ఇవే నిబంధనలకు వర్తిసాయి. వీటి అమలు లేదా పర్యవేక్షణకోసం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు అధికారులుగా ఉండాలని ఈ చట్టంలో ప్రతీ అంశాన్నీ క్షుణ్ణంగా ఉటంకించారు. బంగారం నాణ్యత మొదలుకుని ఆభరణాల లేదా ముడిబంగారం (ప్రైమరీ గోల్డ్) తయారీ, తదుపరి వినియోగదారునికి డెలివరీ ఇత్యాది ప్రధాన విషయాలపై చట్టంలోని ప్రతీ ఛాప్టరూ స్పష్టమైన నిబంధనలను నిర్దేశించింది. కానీ ఎక్కడా అవి అమలుకావు. కొన్ని దగాకోర్ ముఠాలకు ప్రభుత్వాధికారులతో పెద్దగా ఇబ్బంది లేకపోవడం ఒక ఎత్తయితే..,మనదేశంలోని అనేక సామాజిక పరిస్థితులు కూడా వారికి కలిసి వస్తున్నాయి. అభివృద్ధిచెందిన చాలా దేశాల్లో జ్యుయలరీస్‌కి అంతగా ప్రాధాన్యత ఇవ్వరు. కానీ మన భారతీయ సంస్కృతిలో బంగారు ఆభరణాలకు ఎంతటి ప్రతిష్ఠ ఉన్నదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇక్కడ వినియోగం చాలా అధికం. ఐతే మన సమాజానికున్న సమస్య ఏమంటే..,విద్యావంతులు మొదలుకుని పామరుల దాకా "అసలు బంగారం వ్యాపారంలోని లొసుగులు ఏమిటో" తెలియవు. అందరినీ అనలేముకానీ, చాలామటుకు ఇది నిజం. వాటిలో మోసాలేమిటో గ్రహించడం చాలా కష్టంకూడా. ఎంతో ఓపిగా అన్ని కోణాల్లో అధ్యయనం చేస్తే తప్ప బంగారం బండారం బయటపడదు. ఐతే ఈవైపుగా ఎవ్వరూ కనీస ప్రయత్నం కూడా చేయకపోవడం, "షాపువాడు మనవాడేకదా మనల్నేమీ మోసం చేయడు, ఒకవేళ తింటేమాత్రం ఎంత తింటాడులే" అనే ఉదాసీనతతో అధికశాతం వినియోగదారులు వదిలేస్తున్నారు. అవునన్నా కాదన్నా ఇది నిజం. అందరూ ఇలానే ఉంటారని అనలేముకానీ, చాలావరకూ సాగుతున్న ప్రహసనమిది. దీన్ని అలుసుగా సాకుగా తీసుకున్న కొందరు బంగారం వ్యాపారులకు ఆడింది ఆట పాడింది పాటగా తయారైంది.

**వీళ్ళలో లైసెన్స్‌లు ఎందరికున్నాయి ?**

పట్టణంలో కొందరు లైసెన్స్‌లు లేకుండానే వ్యాపారాన్ని నిర్భీతిగా సాగిస్తున్నట్లు చాలా రోజులుగా ఆరోపణలున్నాయి. ఎవరైనా వినియోగదారులు వారి పాత బంగారాన్ని తెచ్చి ఈ దుకాణాల్లో మార్చుకునే సందర్భంగా గరిష్ఠంగా 18శాతానికి పైగా తరుగు తీసేసి, వారిని బోల్తా కొట్టిస్తున్నారట. మరి ఆ వినియోగదారులు ప్రశ్నించరా అనే సందేహం కలుగుతున్నది. ప్రశ్నించినా, ఈ బంగారం వ్యాపారులు వాడే ఓ ప్రత్యేక వ్యాపార పరిభాష ఎవ్వడికీ అర్థంకాదు. దీన్నే "బులియన్ లాంగ్వేజ్" అని కూడా చమత్కరిస్తుంటారు. ఇలా నిలువుదోపిడీ. అంతే కాదు కొత్తవస్తువు విక్రయించినా అందులోనూ తరుగు మామూలే. దేనికీ సరయిన బిల్లులివ్వరు. గట్టిగా అడిగితే "మీకు ఒరిజినల్ ఇన్‌వాయిస్" ఇస్తే మీకే జీఎస్‌టి నష్టం అంటూ కథలు చెబుతారు. ఇదీ నిజమేకదా అనుకుంటూ ప్రజలు సర్దుకుపోతారు. దీన్నిబట్టి గమనిస్తే ఇదంతా జీరో దందా అన్నమాట. రూ.కోట్ల టర్నోవర్ అంతా నిత్యం ఇలానే జరుగుతూ, ప్రభుత్వ ఆదాయాన్ని గండికొడుతున్నట్లేకదా. అసలేం వ్యాపారం లేదని అనుకోకుండా ఏదో కొద్ది వ్యాపారాన్ని మాత్రం అధికారికంగా చూపిస్తున్నారు. అదీ లేకపోతే అనుమానం వస్తుంది కదా. ఇక్కడ విక్రయించే వస్తు నాణ్యత గ్యారంటీ మీద కూడా అనుమానాలున్నాయి. ఈదుకాణాల్లో తాకట్టు వ్యాపారం చేయకూడదు. పట్టణంలో ఇలాంటి లైసెన్స్‌లు కొందరికే ఉన్నాయి. కానీ మనిల్యాండరింగ్ నిబంధనలకు తలదీపం పెట్టేసి, విచ్చలవిడిగా కొన్ని బంగారం దుకాణాల్లో అత్యధిక వడ్డీలకు అప్పులిచ్చేస్తున్నారు. ఇలా ఎన్నో అక్రమాలు, చెప్పుకుంటే పోతే ఎన్ని పుటలైనా చాలవు. ముఖ్యంగా చెప్పేదేమంటే బంగారం సేకరణకు, అమ్మకాలకు, వినియోగదారులకు అందించడానికి (డెలివరీ), రవాణా చేయడానికి కూడా ప్రభుత్వం నుంచి ప్రత్యేక లైసెన్స్‌లుండాలి. తక్షణం సంబంధిత అధికారులు తనిఖీలు చేస్తే అసలు నిజాలేమిటో బయటి ప్రపంచానికి తెలిసొస్తాయి.

**యుపి వ్యక్తుల అక్రమ రిఫైనరీలు :**

ఉత్తర్‌ప్రదేశ్ నుంచి వచ్చి ఇక్కడ మకాం పెట్టిన కొందరు వ్యక్తులు లైసెన్స్‌లు లేకుండానే వారి స్వగృహాల్లో "రిఫైనరీలు" నిర్భీతిగా నడుపుతున్నారు. వీళ్ళు సాగిస్తున్న దందా ఏమంటే..,ప్రధానంగా రోడ్లమీద అద్దాల హంగులతో వర్ధిల్లుతున్న జ్యుయలరీస్ పెద్దలతో ఈ యుపి కార్ఖానాలకు అనుక్షణం సంబంధాలుంటాయి. బంగారం షాపుల్లో ఎవరైనా వినియోగదారులు తమ పాతబంగారాన్ని ఇచ్చి, కొత్త వస్తువు తీసుకున్న సందర్భాల్లో, ఈ పాత వస్తువుని యుపి కార్ఖానాలకు ఇచ్చి కరిగిస్తారు. ఇలా కరిగించే దశలోనే దగాకోర్‌లు మోసాలకు పాల్పడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. గోల్డ్ పర్సంటేజ్‌ని పూర్తిగా తగ్గించేసి, వస్తువులు తయారుచేసి వాటిమీద "హాల్‌మార్క్" గుర్తులు వేయించి, దర్జాగా మళ్ళీ రీసేల్ చేసేస్తున్నట్లు తెలుస్తున్నది. దీనిపై ఓ వ్యాపారిని అడిగితే అలా నకిలీ హాల్‌మార్క్ అవకాశం ఉండదని చెప్పినప్పటికీ, కరెన్సీ ముద్రణకే దిక్కులేనప్పుడు అసలిదెంత అనే వాదనలు కూడా ఉన్నాయి. ఇలాంటి వస్తువుని ఎవరైనా వినియోగదారులు కొనేటప్పుడు దానిమీదున్న "హాల్‌మార్క్" నే చూస్తారు. బ్యాంకుల్లో రుణాలు పొందేప్పుడు కూడా నాణ్యతలోకి తొంగిచూడరు. మళ్ళీ ఆ వస్తువుని ఎప్పుడేనా కరిగిస్తే తప్ప గుట్టుబయటపడదు. ఇదే సావకాశంగా యుపి కార్ఖానాల్లో చీకటివ్యాపారం సాగుతున్నట్లు తెలుస్తున్నది.

**రిఫైనరీకీ ఎన్నో నిబంధనలు :**

రిఫైనరీ కూడా అడ్డగోలుగా చేయకూడదు. దానికీ లైసెన్స్ ఉండాలి. ఒకవేళ ఉన్నా వీళ్ళు వస్తురూపంలో ఉన్న బంగారాన్ని "మెల్ట్-ఎస్సే-రీఫైన్-ఎల్లోయ్-ఎక్స్‌ట్రాక్ట్" రూపాల్లో మాత్రమే దాన్ని మలచాలి తప్ప తిరిగి ఆభరణాలుగా విక్రయించరాదు. ప్రైమరీ గోల్డ్ గా సిద్ధంచేయడానికే రిఫైనరీలు పనిచేయాలి. అంటే బ్లాకులు, శ్లాబులు, బిల్లెట్స్, షాట్స్, రాడ్స్, పిల్లెట్స్, షీట్స్, రూపాల్లో మాత్రమే ఈ లైసెన్న్ వ్యక్తులు బంగారాన్ని మలిచిపెట్టాలి తప్ప, మరో వస్తువినిమయ రూపంలో తయారుచేయకూడదు. అదే సందర్భంలో ఆయా బంగారం ఎన్నిక్యారెట్ల విలువ ఉన్నదో కూడా పరిశీలించి రికార్డు చేయాలి. కానీ స్థానికంగా పనిచేస్తున్న కొన్ని యుపి కార్ఖానాలు అవన్నీ గాలికొదిలి పాత బంగారాన్ని రిఫైన్ చేసి, దానిలోని చాలామటుకు నాణ్యతను సొంతం చేసుకుని, తత్తిమా భాగాన్ని ఒరిజినల్ బంగారంగా బిల్డప్పులిస్తూ మేకప్‌లు చేసి, వాటికి హాల్‌మార్క్‌లు కూడా తగిలించి, పచ్చిమోసాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి. అందువల్ల ప్రభుత్వం తక్షణం అశ్వారావుపేట బంగారం వ్యాపారం మీద (కొందరిమీద) కన్నేసి, అక్రమాలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు. ఇందులోని ఇతర మోసాలెన్నో ప్రభాతవార్త వద్ద సమస్త ఆధారాలతో చిక్కాయి. వాటిని సీరియల్‌గా ఇవ్వడం జరుగుతుంది.

# ప్రాణం తీసిన 'సిగరెట్'...

**(మొదటి పేజీ తరువాయి..)**

నిలుస్తారు... అయినా కానీ కేవలం ఒక్క 'సిగరెట్' వారి మధ్య హత్యకు కారణమైంది. ఇదేంటి కేవలం సిగరెట్ వల్ల హత్య చేసుకుంటారూ అంటూ మీరు అనుకోవచ్చు... కానీ ఇక్కడ అదే పెద్ద వెపన్‌లా మారింది. కేవలం క్షణికావేశం... తాను ఏం చేస్తున్నాడో కూడా తెలియలేదు. అసలు తన ముందు ఉంది తన ప్రాణ స్నేహితుడనే విషయాన్ని అతను మర్చిపోయి ఉంటాడు. అందుకే మరీ దారుణంగా... ఎన్నో ఏళ్ల కక్షకట్టిన వారు కూడా ఇంత దారుణంగా హత్య చేసి ఉండరు అనే విధంగా తనస్నేహితుడి ప్రాణాలు తీసేశాడు. తీరా తేరి చూసే సరికి ప్రాణం కాస్త పోయింది. కొత్తగూడెంలో రౌడీషీటర్లు, యువకులు గంజాయి మత్తులో తూలుతున్నారని చెప్పడానికి.. బెల్టు షాపుల్లో విచ్చలవిడిగా... అసలు ఎంత సమయం అయినా మద్యం లభిస్తుండటంతో దాడులు... హత్యలు మరింత ఎక్కువవుతున్నాయని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.

సిగరెట్ తాగాలనే సరదా ఓ వ్యక్తి హత్యకు కారణం అయింది. తను అడిగిన సిగరెట్ ఇవ్వలేదని షాపు యజమానితో గొడవ కాస్త ఇద్దరు స్నేహితుల మధ్య తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. దీంతో స్నేహితుల మధ్య గొడవ జరిగి హత్య చేసేందుకు కారణం అయింది. కోపోద్రిక్తుడైన వాడు పక్కనే ఉన్న సిమెంట్ ఇటుకతో దాడి చేయగా తన స్నేహితుడు తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన పండుగ పూట పట్టణంలో తీవ్ర సంచలనం రేపింది.

ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి... బెల్టు షాపు వద్ద మద్యం సేవించిన ఇద్దరు స్నేహితులు జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ఎంజీరోడ్‌లో ఉన్న శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి ఆలయం గణేష్ టెంపుల్ ఎదురుగా ఉన్న ఆర్‌కే సూపర్‌మార్కెట్ సందులో ఉన్న పాన్ షాపు వద్దఉ సందీప్ అలియాస్ బాబీ (23), నింధితుడు జగడం సాయిలు వచ్చాడు. పాన్‌షాపులో సిగరెట్ కావాలని అడిగారు. అయితే మీరు అడిగిన కంపెనీ సిగరెట్ లేదని సదరు వ్యక్తికి వారికి సమాచారం ఇచ్చారు. మేం అడిగిన సిగరెట్ తెప్పించకుండా నువ్వేం చేస్తున్నావని ఎదురుప్రశ్నలు వేస్తూ జగడం సాయి గొడవకు దిగాడు. అయితే అసలు గొడవెందుకు రా అని సముదాయించాడు మృతుడు బాబీ. అసలే కోపంతో రగిలిపోతున్న సాయి షాపు అతన్ని వదిలేసి తన స్నేహితుడైన బాబీతో గొడవకు దిగాడు. ఒకరినొకరు కొట్టుకున్నారు. వెంటనే సాయి పక్కనే సిమెంట్ ఇటుకను తీసుకొని బాబీ తలపై గట్టిగా కొట్టాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో బాబీ సంఘటనా స్థలంలోనే పడిపోయాడు., ఇది చూసిన స్థానికులు కొందరు కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయాన్ని పోలీసులకు తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకున్నారు. నింధితుడు జగడం సాయిని అదుపులోకి తీసుకొని


నిందితుడు

రౌడీషీట్ ఓపెన్ చేసినట్లు తెలుస్తోంది. అయితే గతంలో జగడం సాయిపై అనేక కేసులు ఉన్నాయి. ఇటీవల ఓ వారం రోజుల క్రితం కొత్తగూడెంలో గొడవ చేయడంతో రిమాండ్‌కు పంపించారు. రిమాండ్‌కు వెళ్లి వచ్చిన తరువాత పోలీసు వాహనాన్ని క్రాస్‌చేయబోయి తన బైక్‌తో పోలీస్ వాహనాన్ని ఢీ కొట్టేంత పనిచేసి ఝలక్ ఇచ్చినట్లు కూడా తెలిసింది. పోలీసులు అతన్ని మందలించినా అతని తీరు మారలేదు.

**– గంజాయి మత్తులో తూలుతున్న యువత**

పట్టణంలో యువత మరీ విచ్చలవిడిగా పెట్రేగి పోతున్నారు. రౌడీషీటర్లు, యువత గంజాయికి బానిసలవుతూ ఇలాంటి దారునాలకు పాల్పడుతున్నారు. రాత్రి సమయం లో అసలు టైంతో పనిలేకుండా బెల్టు షాపుల వద్ద మద్యం సేవిస్తూ... వారు తెచ్చు కున్న గంజాయిని పీలుస్తూ ఆ మత్తులో తూగుతున్నారు. వారి కళ్లెదుట కనపడిన వారిని ఆపి మరి వారితో గొడవకు దిగుతున్నారు. ఏమైనా ఎదురు ప్రశ్నలు వేస్తే వారిౌ పై దాడికి దిగుతున్నారు. అయితే కొత్తగూడెంలో ఇంత దారుణం జరుగుతున్నా సంబంధిత అధికారులు బెల్టు షాపులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. బెల్టు షాపుల్లో అర్ధరాత్రి, తెల్లవారు జామున అసలు సమయం అనేది లేకుండానే ఎప్పుడు పడితే అప్పుడు తాగు బోతు లకు విచ్చలవిడిగా మందు అమ్ముతుండటంతో ఈ గొడవలు మరింత పెరిగిపోతున్నాయని ప్రజలు చెప్తున్నారు. పట్టణంలో ప్రధా న రహదారి పక్కన బెల్టు షాపులు విక్రయించే వారిపై తగిన చర్య లు తీసుకోవాలంటూ కోరుతున్నారు. పోలీసులు పెట్రోలింగ్ చేస్తు న్నా కానీ రౌడీషీటర్లలో ఎలాంటి మార్పులు రావడం లేదని చెప్తున్నారు.

**– కఠిన నిబంధనలు విధిస్తేనే వారు మారుతారంటున్న ప్రజలు**

పట్టణంలో పోలీసులు, అధికారులు కఠిన నిబంధనలు అమలు చేయకపోవడం వల్లనే ఇలాంటి అల్లర్లు, గొడవలు జరుగుతున్నాయంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో 10 గంటలు దాటిన తరువాత ఎవరూ బయటికి రాకుండా ఆంక్షలు విధిస్తేనైనా ఇలాంటి వాళ్లలో మార్పులు వస్తాయంటున్నారు. అసలు రాత్రి సమయంలో కొంతమంది గ్రూపులుగా ఏర్పడి తిరగడం వల్లనే ఇలాంటి అల్లర్లు జరుగుతున్నాయి. గతంలో ముగ్గురు నలుగురు కలిసి రోడ్లపై తిరిగితే వెంటనే వారిపై యాక్షన్ తీసుకుంటామని పోలీసులు గతంలో స్ట్రిక్ట్ రూల్స్ జారీ చేయడంతో చాలా వరకు అల్లర్లు తగ్గాయి. కానీ ఇప్పుడు అడ్డూఅదుపు లేకుండా రౌడీషీటర్లు రోడ్లపై తిరుగుతూ హల్‌చల్ చేస్తున్నారు.

**– చర్చనీయాంశంగా మారిన ఫోటోలు...**

జగడం సాయి అనే వ్యక్తి తాజాగా తన స్నేహితులతో కలిసి దిగిన ఫోటోలు చర్చనీయాంశంగా మారింది. సినిమాను తలపించే విధంగా ఈ ఫోటో స్టిల్స్ ఉన్నాయి. బైక్‌లపై తన స్నేహితులతో ఒక గ్రూపుగా వస్తూ కత్తులు, గొడ్డళ్ళు, తల్వార్‌లు పట్టుకొని ఫోటోలు దిగడం వెనుక అసలు విషయం ఏంటని పలువురు చెప్తున్నారు. అయితే తాను రౌడీ షీటర్‌గా మారుతున్నాను... అందరూ తనతో జాగ్రత్తగా ఉండాలి... ఎవరైనా అడ్డువస్తే నకిరి పడేస్తా అంటూ ప్రజలకు బెదిరింపు మెసేజ్‌లా ఈ ఫోటోలు కనిపిస్తున్నాయంటున్నారు. ఇప్పుడు ఇదే ట్రెండ్‌లా మారింది.

# భార్య హత్య కేసులో అత్తకు, భర్తకు జైలుశిక్ష

*కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:*

వివాహిత ఆత్మహత్య కేసులో భర్త, అత్తకు జైలుశిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపాల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి భానుమతి మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... అశ్వాపురం మండలం రామచంద్రాపురంకు చెందిన షేక్ రజాక్‌మియా తన ఫిర్యాదులో షేక్ యాస్మిని అదే రామచంద్రపురం గ్రామానికి చెందిన షేక్ రజాక్‌కు ఇచ్చి వివాహం జరిపించారని, వారికి ఆరు సంవత్సరాల కుమార్తె , మూడేళ్ల మరో కుమార్తె ఉన్నారు. ఇద్దరు ఆడపిల్లలే పుట్టారని తరచూగా అనుమానిస్తూ ఇంకా అదనపు కట్నం కావాలని అతని తల్లి రహీంనిశ్శ బేగం, తమ్ముడు నభీ శారీరకంగా, మానసికంగా వేదించేవారని చాలాసార్లు చిత్రహింసలకు గురి చేశారు. ఈ విషయమై చాలాసార్లు కుల పెద్దలు సమక్షంలో పంచాయతీ పెట్టి రూ.25 వేలు అదనపు కట్నం ఇచ్చి కాపురానికి పంపారని తెలిపారు. కొద్దిరోజుల తర్వాత భద్రాచలం ఆర్టీసీ డిపోలో దొంగతనం చేయగా భర్త షేక్ రజాక్‌ని ఉద్యోగం నుంచి తీసివేశారు. ఈ సంఘటన తర్వాత ఇంకా వేదింపులు ఎక్కువయ్యాయని యాస్మిన్ చాలాసార్లు చెప్పిందని తెలిపారు. శుక్రవారం సాయంత్రం గొడవ పెట్టుకొని హింసించి అదనపు కట్నం తెస్తేనే ఇంట్లో ఉండాలని బాధలు పెట్టగా ఆ బాధలు తట్టుకోలేక 16-05-2014న ఇంట్లో ఉన్న కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుందని గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి అప్పటికే భద్రాచలం గవర్నమెంట్ ఆస్పత్రికి తీసుకొచ్చారరని తెలిపారు. మృతురాలి తల్లిదండ్రులు వెళ్లి చూడగా ప్రభుత్వ డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించమని చెప్పగా ఖమ్మం తరలించామని తెల్లవారు జామున 17వ తేదీన ఉదయం 5 గంటలకు చనిపోయిందని అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్సై టి. కిరణ్ కేసు నమోదు చేసుకునగా, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వేణుచందర్ దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశాడు. కేసు నడుస్తున్న కాలంలో నభి చనిపోయాడు. కోర్టులో 12 మంది సాక్షుల విచారణ అనంతరం షేక్ రజాక్, రహీమున్నీసాబేగంకు భారత శిక్షాస్మృతి 306, 498ఏ మూడు సంవత్సరంలో జైలుశిక్ష రూ.3 వేలు జరిమానా, ఏడాది జైలుశిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ మీరజ్ ఫిర్దాసి వాదించారు. కోర్టు లైజన్ ఆఫీసర్ హరిగోపాల్, కోర్టు పీసీ రాంబాబు సహకరించారు.

## అదుపుతప్పి మోటార్ సైకిల్ పల్టీ ఒకరికి గాయాలు

*కామేపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :*

ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం జింకల బంజర క్రాస్ రోడ్ వద్ద మంగళవారం చోటు చేసుకుంది.

అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. ద్విచక్రవాహనంపై లకావత్ బద్రు ప్రయాణిస్తుండగా అదుపుతప్పి పల్టీగ కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన బద్రికు కామేపల్లి 108 వాహనంలో తరలించారు.

# వైరాలో దీపావళి సంబరాలు



*వైరా,అక్టోబర్25,ప్రభాతవార్త:*

వైరాలో దీపాల పండుగ దీపాలు ఉత్సవాలు దీపావళిని అత్యంత వైభవంగా జరుపుకున్నారు. వారంతాపు సెలవులు తోడు సోమ, మంగళవారం సెలవులు ప్రకటించడంతో కుటుంబాల్లో దీపావళి సందడి నెలకొంది. మరోప్రక్క ధన త్రయోదశి దీపావళి పురస్కరించుకొని బంగారం కొనుగోలు చేసి పెద్ద ఎత్తున పండుగను చేసుకున్నారు. చెడుపై మంచి సాధించే విజయమే దీపావళి అని, అజ్ఞాన అంధకారం తొలగించి జ్ఞానకాంతులు ప్రసరింపచేయడమనే తత్వాన్ని దీపావళి రోజున ప్రజలంతా ఆనందోత్సవాలతో పండుగను జరుపుకున్నారు. బాణసంచాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పర్యావరణహితంగా పండుగను జరుపుకున్నారు.







## వ్యక్తిపై కర్రలతో దాడి

*జూలూరుపాడు, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:*

మండలంలోని కాకర్ల గ్రామానికి చెందని వందనపు సత్యనారాయణ తన వ్యక్తిగత పనుల కోసం తన బైక్‌పై అదే గ్రామానికి చెందిన చావా కృష్ణయ్య ఇంటికి వెళ్లి అక్కడ పనులు ముగించుకొని ఈ నెల 23వ తేదీన రాత్రి సుమారు 8.20 గంటల సమయంలో ఇంటికి వస్తూ ఉండగా మార్గమధ్యలో అనగా కాకర్ల గ్రామ సెంటర్ వద్దకు వచ్చే సరికి అదే గ్రామానికి చెందిన చర్ల యోహాను అడ్డగించాడు.

ఫిర్యాదు దారుడి బైక్‌ను అడ్డగించి అరేజ్ లంజా కొడకా అంటూ దుర్భాషలాడుతూ తన వద్ద ఉన్న కర్రతో తలపై కొట్టగా తీవ్ర రక్త గాయాలైంది. తేరుకునే లోపే అదే కర్రతో మరో దెబ్బకొట్టగా చేతికి కూడా తీవ్ర గాయమైందని వెంటనే అక్కడి షాపులో ఉన్న జల్లిక రాధాకృష్ణ గొడవ దగ్గరికి వచ్చి కొట్టకుండా ఆపినాడని గ్రామస్తుల సాయంతో చికిత్స కోసం కొత్తగూడెం వెళ్లి చికిత్స చేయించుకున్నానని, అయితే ఈ దాడి వెనుక మరి కొంత మంది వ్యక్తుల ప్రమేయం ఉందని తనకు అనుమానంగా ఉందని సమగ్రంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలేనన్న ఫిర్యాదుపై ఎస్సై పోటు గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కుట్టుమిషన్ అందజేత



*వైరా,అక్టోబర్25,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రాయల నారాయణరావు, ఉష పెళ్లిరోజు సందర్భంగా నిరుపేద మహిళలకు కుట్టుమిషన్‌ను లయన్స్‌క్లబ్ ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, సెక్రటరీ రాయపూడి వెంకటేష్, రజని దంపతులు, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ, మైక్రో క్యాబినెట్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జిఎంటి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరి మధు, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కొడుకుతో కలిసి తండ్రి ఆత్మహత్య





*ఎర్రుపాలెం, అక్టోబర్ 25, ప్రభాతవార్త :*

మంగళవారం ఉదయం సుమారు 10గంటల సమయంలో ఎర్రుపాలెం రెమిడిచర్ల మధ్య గల రైల్వే గేట్ 131ఇ వద్ద అప్ లైన్ ట్రాక్‌పై వెళ్ళు ఆర్‌పిఆర్‌ఎంప గాడ్స్ రైలు బండి క్రింద పడి తన్నీరు రామారావు (34) రేషన్ డీలర్ మైలవరం ఎన్టీఆర్ జిల్లా వాస్తవ్యుడు తన 7సంవత్సరాల కొడుకు తన్నీరు గోపినంద్‌తో కలిసి ఆత్మహత్య చేసుకుని ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. కేసును ఖమ్మం జీఆర్పీ ఎస్సై పి భాస్కర్‌రావు దర్యాప్తు చేస్తున్నారు. రామారావు భార్య నాగలక్ష్మీ మైలవరంలో అదే ఊరికి చెందిన తమ్మిశెట్టి నాగరాజుతో వివాహేతర సంబంధం పెట్టుకొని ఇద్దరు కలిసి ఉండటం చూసిన రామారావు తన కొడుకుని తీసుకొని చెరువు మాధవరం తన చిన్న అమ్మ దగ్గరకు వచ్చి విషయం తెలియచేసి కొడుకుతో కలిసి ఆత్మహత్య చేసుకొని మరణించారు.

## క్రికెట్ ఆటలో వివాదం..వ్యక్తిపై దాడి

*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 25*



సింగరేణి మండలం పోలంపల్లి సమీపంలో ఆటస్తలం వద్ద క్రికెట్ ఆటలో నెలకొన్న వివాదంలో వికెట్‌తో దాడిచేయగా గాయాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పోలంపల్లికి చెందిన యువకులు గ్రామ సమీపంలోని ఆటస్తలం వద్ద క్రికెట్ ఆడుతున్నారు ఈ క్రమంలో ఆటగాళ్ల ఎంపిక విషయంపై నెలకొన్న వివాద ఫలితంగా వాంకుడోతు ప్రవీణ్‌కుమార్‌పై దారావత్ వీరన్న, వంశీలు వికెట్‌తో దాడి చేసి చేతులపై గాయాలు చేసారని బాదితులు తెలిపారు అదేవిదంగా తనపై నానా రకాలుగా దుర్బాషలాడారని తెలుపుతూ బాధితుడు ప్రవీణ్‌కుమార్ కారేపల్లి పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసారు. దీనికి సంబందించి ఎస్‌ఐ కుశకుమార్ విచారణ చేపట్టారు.

## సత్యంకు కన్నీటి వీడ్కోలు

*చింతకాని, అక్టోబర్ 25, ప్రభాతవార్త :*



నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి కడవరకు నిబద్దత కలిగిన మార్కిస్టు నాయకుడిగా మిడిదొడ్ల సత్యం తన జీవితం గడిపారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. పాతర్లపాడు గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు మిడిదొడ్ల సత్యం సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం ఉదయం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పాతర్లపాడు చేరుకొని సత్యం పార్ధివదేహంపై పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా తమ్మినేని మాట్లాడుతూ.... సత్యం నిరాడంబర జీవితాన్ని గడిపి నేటితరం నాయకులకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన అకాల మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటన్నారు. సత్యంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పార్టీ కార్యకర్తలు సత్యం ఆశయాలను ఆదర్శంగా తీసుకుని పనిచేయాలన్నారు. పార్టీ నిబంధనలకు కట్టుబడి పార్టీ నిర్మాణంలో ఎనలేని కృషి చేశారన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీ కోసం పని చేశాడని ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడానికి స్దానిక నాయకులు కార్యచరణ సిద్దం చేయాలని సూచించారు. నివాళులర్పించిన వారి పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వరరావు, మడిపల్లి గోపాల్‌రావు, వత్సవాయి జానికిరాములు, కాటబత్తిని వీరబాబు, పంగా గోపయ్య, తోటకూర వెంకటనర్సయ్య, ఆలస్యం రవి, మద్దిని సత్యం, బల్లి చిన్నవీరయ్య, గడ్డం రమణ, మునుకుంట్ల సుబ్బారావు, బత్తుల శానయంసుందర్, బిల్లా లక్ష్మయ్య, ఏపూరి రవీంద్రబాబు పాల్గొన్నారు.




## బండారుగూడెం పాఠశాలలో ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం రాష్ట్రీయ బాలస్వస్తియ కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌బీఎస్‌కే డా.వినయ్, డా.శంకుతల ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి, విద్యార్థుల్లో చర్మవ్యాధులు, దగ్గు, పౌష్టికాహారలోపాలు, గుర్తించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్‌ఎం బెక్కంటి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఏ.వీ.సీతారం, టి.వంశీమోహన్, ఎం.సరోజిని, జీ.రవి, ఏఎన్‌ఎం కళ్యాణి, ఆయా తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు కమ్యూనిటీ పోలీసు అవగాహన సదస్సు

*భద్రాచలం(టౌన్), ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని డిగ్రీ కళాశాలలో మంగళవారం కమ్యూనిటీ పోలీసు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని స్థానిక సీ.ఐ నాగరాజురెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని యువతకు అవగాహన కల్పించారని తెలియజేశారు. సైబర్ నేరాల గురించి, షీ టీంల గురించి అవగాహనలో తెలిపారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భద్రయ్య సహకారంతో అసిస్టెంట్ ప్రొఫెసర్ కామేశ్వరరావు పర్యవేక్షణలో కార్యక్రమంలో నిర్వహించారు. మొత్తం 500ల మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలియజేశారు. 10 మంది పోలీసు సిబ్బందితో పాటు, డిగ్రీ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## దీపావళి సంబురాల్లో ఎడవల్లి

*పాల్వంచ, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:*

పట్టణంలో జరిగిన దీపావళి సంబురాల్లో టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ పాల్గొన్నారు. కుటుంబ సమేతంతా పాల్వంచలోని తన నివాసంలో బాణసంచాలు కాల్చారు., అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువత కీలకపాత్ర పోషించాలి

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువకులు కీలకపాత్ర పోషించాలని పినపాక నియోజకవర్గం యూత్ సభ్యుడు, మండల ఇంచార్జ్ హర్ష నాయుడు అన్నారు. టీఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల యువజన అధ్యక్షుడు గోనెల నాని అధ్యక్షతన బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన మండల యూత్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భవిష్యత్ రోజుల్లో రాజకీయాల్లో యువకులు అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పినపాక నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని అందరికి తెలిసేలా గ్రామాల్లో యువత బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులను కలుపుకొని రాజకీయాలు చేయాలన్నారు. టీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేస్తే పదవులు వస్తాయన్నారు. టీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధికి కేవలం ఎమ్మెల్యే రేగా కాంతారావు తోనే సాధ్యమన్నారు. రేపటి నుంచి మండలంలోని 17 పంచాయతీలు తిరిగి గ్రామంలోని యూత్ కమిటీ సహకరించాలని కోరారు. అనంతరం నాని మాట్లాడుతూ.. నియోజకర్గంలోనే మండల యూత్ రోల్ మోడల్‌గా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెరాష యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి ఎడమకంటి సుధాకర్ రెడ్డి, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ జైచంద్ర, సారపాక యూత్ అధ్యక్షులు లక్ష్మీ చైతన్యరెడ్డి, సారపాక యూత్ జనరల్ సెక్రటరీ చిరంజీవి, వైస్ ప్రెసిడెంట్ పవన్ కుమార్, మండల యూత్ నాయకులు తొకల సతీష్, గంగరాజు యాదవ్, కోట రమేష్, కేసూపాక మహేష్, మందా ప్రసాద్, కన్నెపల్లి సతీష్, బర్ల ప్రవీణ్, సుధాకర్, పవన్, రాయల నరేంద్ర, గొడ్డ రాజు, రాకేష్, కుమ్మరిపల్లి నాగరాజు, శాన్కురి సతీష్, గుండె సతీష్, దేగల నవీన్, తోకల శివ, బొగ్గుల ప్రసాద్, బాసిపోయిన కిట్టు యాదవ్, ప్రవీణ్, ప్రసాద్, మండలంలోని యువత తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుప్రమాదానికి గురైన వ్యక్తికి ఆర్థిక సహాయం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*




బూర్గంపహాడ్ మండలం నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన శ్రీకాంత్ అనే యువకుడు యాక్సిడెంట్‌కి గురై తలకి గాయం అవ్వడం వలన తన వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50వేలు చెక్‌ను రోటరి క్లబ్ ఆఫ్ భద్రా వారి ఆధ్వర్యంలో రోటరి క్లబ్ అధ్యక్షులు టీ.యస్.భాస్కర్‌రావు, రోటరి క్లబ్ కార్యదర్శి టి.విజయ్‌కుమార్, డాక్టర్ అమృతా సింధు ఐటీసీ మెడికల్ ఆఫీసర్, శ్రీకాంత్ తండ్రికి ఆర్థిక సహాయం అందజేశారు. శ్యామ్ కిరణ్, యం.శ్రీనివాస్, చాంద్ బాషా, చంగల్‌రావు, హరిప్రసాద్, జి.ఆర్.కే.రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టాటా ర్యాలీస్ పై రైతులకు అవగాహన

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

టాటా ర్యాలీస్ పురుగుమందులతో పంటలు దిగుబడి పెంచడమే కాకుండా తెగులను అరికట్టేందుకు సహాయపడుతుందని ర్యాలీస్ ఏరియా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్ తెలియజేశారు. మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో రైతులతో మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. ర్యాలీస్ పురుగుమందులతో మిర్చి పంట తెగులను అరికట్టవచ్చని దీని ద్వారా రైతులకు మేలు జరుగుతుందని లాభాలు గడించొచ్చని పేర్కొన్నారు. రైతులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో సేల్స్ ఎగ్జిక్యూటివ్ షేక్ మహబూబ్ సుభాని, క్రాఫ్ అడ్వైజర్ వీరబాబు, స్థానిక రైతులు బాదం అచ్చిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నాగిరెడ్డి, ఎడంకంటి లింగారెడ్డి, పాలెం లక్ష్మిరెడ్డి, పోతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పోతిరెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అధిక సాంద్రత పత్తిని పరిశీలించిన అధికారులు

*సుజాతనగర్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:*

జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఏడీఏ లాల్‌చంద్‌లు సుజాతనగర్ మండలం నాయకులగూడెంలో వసంత తిరుపతిరావు అనే రైతు సాగు చేస్తున్న అధిక సాంద్రతపత్తి పంటను పరిశీలించారు. 2.5 ఎకరాల్లో ఈ పత్తి పంట సాగు అవుతోందని, ఈ పత్తి పంటలో ఎకరానికి 5 ప్యాకెట్లు విత్తనాలు వేయాలని అన్నారు. ఆశించిన విధంగానే పత్తిపంట దిగుబడి వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నర్మద, రైతు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న చేయూత ట్రస్ట్

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మొరంపల్లి బంజరు గ్రామానికి చెందిన పెరుమాళ్ళ రమణ అనే మహిళకు కడుపులో గడ్డ ఏర్పడి ఆరోగ్యం క్షీణించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. అతి నిరుపేద కుటుంబం కావడం అందులోను భర్త కూడా చనిపోయి ఉండటం ఇద్దరు కుమారులులలో ఒక కుమారుడిని కూడా కోల్పోయి ఒక కుమారుడిని, తల్లిని ఇద్దరినీ తను కూలి పని చేసుకుంటూ పోషిస్తూ జీవనం సాగిస్తున్న ఆమెకు ఆరోగ్యం క్షీణించడంతో ఆర్థిక సాయం కోసం దాతల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో సమాచారం తెలుసుకున్న బంజర్ చేయూత ట్రస్ట్ రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. ట్రస్ట్ ఏర్పడి కొద్ది కాలంలోనే పలువురు అభాగ్యుల ఆరోగ్యం కోసం ఆర్థిక సాయం చేస్తూ అండగా నిలపడుతున్న చేయూత ట్రస్ట్ వారిని మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీ నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ కైపు నాగిరెడ్డి, ట్రెజరరీ జక్కిరెడ్డి, మల్లారెడ్డి, సెక్రెటరీ పుట్టి రాజేష్, సభ్యులు మేడం లక్ష్మిరెడ్డి, సెనగ మల్లేష్, గంట మస్తాన్ బాబు, కామిరెడ్డి వెంకటరెడ్డి, మూల లక్ష్మిరెడ్డి, సాయిబాబు, బాధితురాలు బంధువులు చిట్టిబాబు, అప్పారావు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# రానున్న ఎన్నికల్లో మధిరలో గులాబీ జెండా ఎగరాలి

## -భారీర్యాలీతో కమల్‌రాజ్ జన్మదిన వేడుకలు



**మధిర,అక్టోబర్25(ప్రభాతవార్త**

జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ జన్మదిన వేడుకలను మంగళవారం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో మధిరలో ఘనంగా నిర్వహించారు. మధిర మండలం ఆత్కూర్ గ్రామంలో హనుమాన్ ఆలయంలో ప్రత్యేకపూజలు చేసిన ఆయన తొలుత యూత్ నాయకులు అబ్బూరిరామన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్య క్రమంలో కేకును కట్‌చేసిన ఆయన అనంతరం మండల,పట్టణ,యూత్‌ల ఆధ్వర్యంలో ఆత్కూర్ రింగ్ మీదుగా భారీ మోటార్‌సైకిల్ ర్యాలీతో ముందుకుసాగారు.



పట్టణంలోని అంబేద్కర్‌సెంటర్‌లో, ఆ తదుపరి మార్కెట్‌యార్డ్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో ఆయన పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్‌కట్‌చేసి స్వీట్‌లను పంపిణీ చేసారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడు తూ తన జన్మదినవేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఆత్మీయతతో నిర్వహించడం పట్ల అందరికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో తెరాస(బిఆర్‌ఎస్) పార్టీ బలోపేతమైందని, అన్ని వర్గాలు, ప్రత్యేకించి మహిళలు,యువత,రైతాంగం పెద్దఎత్తున అండగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా స్ఫూర్తిదా యకంగా నిలుస్తున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో మరోమారు అధికారంలోకి రావడం తథ్యమన్న ఆయన దేశరాజకీయాల్లో కూడా అధినేత కెసిఆర్ సత్తాచాటనున్నారన్నారు. పార్టీ శ్రేణులు ఈరోజు నిర్వహించిన వేడుకలు రాజకీయంగా పార్టీలో ఐక్యతను చాటిచెప్పేదిగా మారడంతో పాటు తెరాస పార్టీలో వర్గాలు ఉన్నాయంటూ జరుగుతున్న ప్రతిపక్షపార్టీల విష ప్రచారాన్ని తిప్పికొట్టిందని, ఇదే స్ఫూర్తితో వచ్చే ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో గులాబీ జెండా రెపరెపలాడాలని, అసెంబ్లీలో మన స్థానాన్ని నిలుపుకోవాలని, ఇందుకు ప్రతిఒక్క కార్యకర్త, నాయకుడు ఐక్యంగా బాధ్యతతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా కమల్‌రాజ్ జన్మదిన వేడుకల సందర్భంగా డిజెలతో నిర్వహించిన మోటార్‌సైకిల్‌ర్యాలీ పట్టణంలో రాజకీయ బలప్రదర్శనతో పాటు రానున్న ఎన్నికల్లో మధిర నుండి తిరిగి తాను బరిలో నిలవనున్నట్లు కమల్‌రాజ్ వెల్లడించేదిగా వ్యూహాత్మకంగా జరిగిందని చెప్పవచ్చు. అయితే జిల్లా పరిషత్‌ఛైర్మన్ జన్మదినం జూన్15న రికార్డుల పరంగా ఉండగా, యదార్ధంగా అక్టోబర్25గా ఆయన ఎప్పుడూ జరుపుకుంటుం డడంతో ఈవేడుక సందర్భంగా పలువురు ఈవిషయమై చర్చించుకోవడం గమనార్హం. ఈకార్యక్రమంలో పార్టీకి చెందిన మండల,పట్టణ, జిల్లా, యువజన,సోషల్‌మీడియాకు చెందిన నాయకులు, గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో అభివృద్ధికి చేస్తాం

**మహబూబాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

ప్రజల సహకారంతో మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 22, 36 వార్డుల అభివృద్ధికి కృషి చేస్తామని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని కంకబోడు ప్రాంతంలో వీధి బోర్డులను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు బి. అజయ్, వార్డు కౌన్సిలర్ బి. నీరజా రెడ్డి ధర్మన్నలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దాస్యం రామ్మూర్తి, భూపతి విజయలక్ష్మి, దేగల సత్యనారాయణ, నీలం శ్రీనివాస్, పెరుగు కుమార్, రఘు, భూపతి మహేందర్, శ్రీనివాస్, వెంకటరమణ, మల్లయ్య, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# వీధి కుక్కల స్వైర విహారం - 15 మేక పిల్లలు మృతి

**పాల్వంచ, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:**

మండలంలోని విద్యానగర్‌కాలనీ బైపాస్‌రోడ్డులో పాత సమ్మక్క సారక్క వైన్స్ వెనుక భాగంలో మేతకు వచ్చిన 15 మేక పిల్లల పైన వీధి కుక్కలు విచక్షణ రహితంగా కరవటంతో 15 మేకపిల్లలు చనిపోయినట్లు స్థానికులు తెలిపారు. మండల పరిధిలోని విద్యానగర్‌కాలనీ బైపాస్‌రోడ్డులో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. మొరిగే క్కు కరవదంటారు... కానీ ఇప్పుడు మొరగని కుక్కలే కాదు మొరిగే క్కులు సైతం పిక్కలు సైతం పీకుతున్నాయి. రాత్రి పగలు అనే తేడా లేకుండా నిత్యం ప్రజల్ని మేకపిల్లను సైతం కుక్కలు వెంటపడి మరీ కురుస్తున్నాయి. నడిచి వెళ్లే వారు కాదు ద్విచక్ర వాహనాల్లో వెళ్లే వారిని కూడా కుక్కలు వదలడం లేదు. కుక్కల దెబ్బకు ఇంట్లో నుంచి బయటకు రావాలన్నా బయటకు వచ్చిన



వారు తిరిగి ఇంటికి చేరు కోవాలన్నా బిక్కుబిక్కు మంటూ వెళ్లాల్సి వస్తోంది. ఇప్పటికైనా చుంచుపల్లి మండలంలోని వీధి కుక్కలను నివారించండి మహా ప్రభో అని స్థానికులు వేడుకుం టున్నారుఇప్పటికైనా అధికారు లు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. కుక్కల బెడద నివారించ చేయుటకు చర్యలు చేపట్టకపో వడంపై తీవ్ర విమర్శలకు దారితస్తోంది. కనీసం ఇప్పటికైనా వీధి కుక్కల బారి నుంచి రక్షణ కల్పించాలని స్థాని కులు డిమాండ్ చేస్తున్నారు.




## ఆర్టీసీ సర్వీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### -పరకాల డిపో మేనేజర్ రాములు

**చిట్యాల, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



ఆర్టీసీ సర్వీస్ సేవలను ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని పరకాల డిపో మేనేజర్ బివికే రాములు కోరారు. ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యాక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని నవాబుపేట గ్రామంలో గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డిపో మేనేజర్ రాములు మాట్లాడుతూ..ఆర్టీసీ బస్ సర్వీసులోనే సురక్షిత ప్రయాణం అని తెలిపారు. ప్రయాణికులకు నిత్యం అందుబాటులో బస్సు సర్వీస్ సేవలు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భర్త కొసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, సారయ్య, తిరుపతి, బొమ్మ సతీష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

### -చిట్యాల ఎస్ఐ కృష్ణ ప్రసాద్

**చిట్యాల, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



శాంతి భద్రతల పరిరక్షణ కోసం, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని, వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఎస్ఐ కృష్ణ ప్రసాదన పిలుపునిచ్చారు. పోలీస్ అమరవీరుల వారోత్స వాల్లో భాగంగా మంగళవారం మండలకేంద్రం నుండి నవాబుపేట వరకు సైకిల్‌పై శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిత్యం కృషి చేస్తున్నట్లు చెప్పారు. పోలీసుల విధులకు విఘాతం కలగకుండా ప్రజలు సహకరించాలని కోరారు. పోలీసు అమరవీరుల ఆశయ సాధనకోసం కృషి చేయాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది, యువత, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కాళేశ్వర ఆలయం ద్వార బంధనం

**మహదేవపూర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలను మంగళవారం సూర్యగ్రహణం సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు ద్వార బంధనం చేశారు. బుధవారం ఉదయం సంప్రోక్షణ కార్యక్రమ అనంతరం 7గంటల నుండి భక్తుల దర్శనానికి అనుమి ఉండున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది.




## రాత్రి 10.30 దాటితే వ్యాపారాలు చేయవద్దు

### - హెచ్చరికలు జారీ చేసిన పట్టణ ఎస్సై నరేష్

*పాల్వంచ, అక్టోబర్ 25 - (ప్రభాతవార్త):*



పాల్వంచ వ్యాపారస్తులు ప్రతీ రోజు రాత్రి 10.30 గంటల తర్వాత ఎటువంటి వ్యాపారాలు నిర్వహించవద్దని, అలా నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పాల్వంచ పట్టణ ఎస్సై నరేష్ అన్నారు. అదే విధంగా మైనర్లకు మోటార్ బైకులు ఇచ్చినా, రాత్రి వేళల్లో అవసరమైతే తప్ప అనవసరంగా ఎవరూ పట్టణ వీధుల్లో మోటార్ బైకులు నడుపుతూ సౌండ్ పొల్యూషన్ చేస్తే ఊరుకోమన్నారు. పోలీసులు పెట్రోలింగ్ చేస్తారని, ఆ సమయంలో ఎవరైనా తారస పడినా, అనుమానంగా కనిపించినా, మైనర్లు ఉంటే మాత్రం ఉపేక్షించేది లేదన్నారు. రాత్రి 10.30 గంటల తరువాత ఎలాంటి వ్యాపారాలు చేసినా వారిపై చర్యలు ఉంటాయని చెప్పారు.

## ఘనంగా దీపావళి సంబురాలు

*చండ్రుగొండ, అక్టోబర్ 25 - (ప్రభాతవార్త):*



చండ్రుగొండ మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం దీపావళి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోనే దేవాలయంలో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. పండుగ సందర్భంగా ఇళ్ల ముంగిట రంగురంగుల దీపాలు వెలిగించి బాణసంచా కాల్చి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

## కేజీబీవీలో తాత్కాలిక పోస్టుల ఎంపిక జాబితా ప్రదర్శన

*ములకలపల్లి, అక్టోబర్ 25 (ప్రభాతవార్త) :*

ములకలపల్లి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఖాళీగా ఉన్న సీఆర్‌టీ(హిందీ ఫిజికల్ సైన్స్) పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆ దరఖాస్తులను మండల, జిల్లా స్థాయిలో మెరిట్ లిస్టు ఎంపిక చేయబడిందని, ఎంపిక చేయబడిన మెరిట్ లిస్టును జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం కస్తూర్బాగాంధీ విద్యాలయంలో నోటీసుబోర్డులో ప్రదర్శించినట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సక్కుబాయి మంగళవారం తెలిపారు. ఆ మెరిట్ లిస్టులో అభ్యంతరాలు ఉంటే అభ్యర్థులు 29న సాయంత్రం 5 గంటలలోపు తమ అభ్యంతరాలను రాతపూర్వకంగా కేజీబీవీలో సమర్పించాలని కోరారు.

## బస్సు ఢీ కొని పాడిగేదె మృతి

*చండ్రుగొండ, అక్టోబర్ 25 - (ప్రభాతవార్త):*



మండల కేంద్రంలోని చండ్రుగొండలో సోమవారం అర్ధరాత్రి జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు ఢీకొని ఎండీ రఫీక్ అనే రైతుకు చెందిన పాడిగేదె మృతి చెందింది. రైతు ఇంట్లో కట్టేసి ఉన్న గేదె పలుపు తెంపుకొని దూడతో సహా వెళ్లింది. గ్రామ శివారులో రోడ్డుపై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన వరంగల్ డిపో2కు చెందిన లగ్జరీ బస్సు వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ రూ.70 వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపాడు. రైతు ఫజర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయలక్ష్మీ తెలిపారు.

# అమరవీరుల కుటుంబాలను పరామర్శించిన పాల్వంచ పోలీసులు

*పాల్వంచ క్రైం, అక్టోబర్ 25 - (ప్రభాతవార్త):*



20 సంవత్సరాల క్రితం అశ్వాపల్లి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ మావోయిస్టుల దాడిలో మరణించిన బండి హరినాథ్ కుటుంబాన్ని పాల్వంచ డీఎస్పీ సత్యనారాయణ పరామర్శించారు. ప్రస్తుతం పాల్వంచ పట్టణ పరిధిలోని బొల్లోరుగూడెంలో నివాసం ఉంటున్న బండి హరినాథ్ సతీమణి రాజ్యలక్ష్మీ, కుమారుడు అమృత్ సాయినాథ్, కుమార్తె తేజస్వీలను పరామర్శించారు. అనంతరం హరినాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తమను సంప్రదించవచ్చని అన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాల ఫలితమే ప్రస్తుతం సమాజంలో మనం ప్రశాంతంగా జీవిస్తున్నామని, వారి త్యాగాలను ఎప్పటి కప్పుడు మర్చిపోకూడదని అన్నారు.



## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి : కొత్వాల

*పాల్వంచ రూరల్, అక్టోబర్ 25 - (ప్రభాతవార్త):*

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం దీపావళి పర్వదినం సందర్భంగా జగన్నాథపురం పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయంలో కొత్వాల దంపతులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అయ్యప్పదీక్ష తీసుకున్న తర్వాత మొదటిసారిగా కొత్వాల పెద్దమ్మతల్లిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్ బేతంశెట్టి విజయ్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నందా ఆనయక్, గంధం నరసింహారావు, గందం వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 29న ఉద్యోగులకు కౌన్సిలింగ్ : రజాక్

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 25 - (ప్రభాతవార్త):*

సింగరేణి కొత్తగూడెం ఏరియాలో విధులకు గైర్హాజరవుతున్న ఉద్యోగులకు ఈ నెల 29వ తేదీన కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ తెలిపారు. గుర్తింపు సంఘం విజ్ఞప్తి మేరకు ఏరియా జీఎం జక్కం రమేష్ చొరవతో విధులకు గైర్హాజరవుతున్న వారి కుటుంబ సభ్యులతో కలిసి కౌన్సిలింగ్‌లో పాల్గొనాలని చెప్పారు. అన్ని మైన్‌లు, ఓసీపీలు, డిపార్ట్‌మెంట్‌లలో గైర్హాజరవుతున్న ఉద్యోగుల ఇండ్లకు సంక్షేమాధికారి, పిట్ కార్యదర్శులు వెళ్లి వారిని కౌన్సిలింగ్ చేసి వారికున్న సమస్యలను అడిగి తెలుసుకొని ఉద్యోగం చేస్తేనే కుటుంబ సభ్యులు బాగుంటారని, వారికి 29వ తేదీన తీసుకురావాలని చెప్పారు.

## 28న తిమ్మంపేటలో ఉచిత వైద్యశిబిరం

*ములకలపల్లి, అక్టోబర్ 25 (ప్రభాతవార్త) :*

భద్రాచలం ఐటీడీఏ, వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తిమ్మంపేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఈనెల 28న ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు మంగపేట పీహెచ్‌సీ వైద్యురాలు ఉదయలక్ష్మి మంగళవారం తెలిపారు. ఈ శిబిరం 28న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగుతు ందని, శిబిరంలో పలు వ్యాధులకు సంబంధించిన వైద్యనిపుణులు హాజరై శిబిరానికి వచ్చిన వారికి ఆరోగ్యపరీక్షలు చేస్తారన్నారు. గర్భిణులకు స్కానింగ్, అన్ని రక్తపరీక్షలు చేయడం జరుగుతుందని, మండలంలో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అధికార పార్టీలో చేరికలు అవాస్తవం

### 'వార్తా' పత్రిక వాస్తవాలు రాసింది

### - కాంగ్రెస్ మండలం అధ్యక్షుడు సాబీర్ హుస్సేన్

*చండ్రుగొండ, అక్టోబర్ 25 - (ప్రభాతవార్త):*

చండ్రుగొండ మండలం రావికంపాడు గ్రామంలో ఆదివారం అధికార పార్టీలో వివిధ పార్టీల నుంచి 250 కుటుంబాలు చేరినట్లు కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాబీర్‌హుస్సేన్ అన్నారు. వార్తా పత్రికలో సోమవారం వెలువడిన శీర్షికలో వాస్తవం రాసిందని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ... రావికంపాడు గ్రామంలో ఏ పార్టీ వాళ్ల అధికార పార్టీలో చేరలేదు అన్నారు. ఆదివారం అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు సమక్షంలో చండ్రుగొండ మండలం రావికంపాడు గ్రామంలో వివిధ పార్టీలతో పాటు కాంగ్రెస్ పార్టీ నుంచి అధికార పార్టీలో భారీగా చేరికలు జరిగినట్లు గ్రామంలో నుంచి రెండు బస్సుల ద్వారా జనాభాను తరలించి ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరినట్లు ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదని అన్నారు. అదే పార్టీ వాళ్లను చేర్చి కాంగ్రెస్ పార్టీతో పాటు వివిధ పార్టీల నుంచి 250 కుటుంబాలు చేరినట్లు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.



అధికార పార్టీ నాయకులు తెలుసుకోవాల్సిన విషయం ఏంటంటే త్వరలోనే అధికార పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు ఉంటాయన్నారు. చేతనైతే వాటిని ఆపుకోవాలని, అధికార పార్టీ నాయకులకు సవాల్ చేశారు. వార్తా పత్రికలో సోమవారం వెలువడిన శీర్షికలు పార్టీలో చేరికలు అంటూ పార్టీ పరువుని తీస్తున్నారన్నమాట. వాస్తవం అది మేమే కాదు ఆ పార్టీ నాయకులు కూడా బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. ఈ హడావుడంత గతంలో దళిత బంధు దండుకునే విధంగా రెండో విడత దళిత బంధుతో పాటు గిరిజన బంధులో బినామీ పేర్ల మీద దక్కించుకునే అందుకే ఈ ప్రయత్నాలని స్పష్టం చేశారు. అందులో భాగంగానే గ్రామంలోనే ఏమీ తెలియనటి గ్రామ ప్రజలను మీటింగ్ ఉంది అంటూ బస్సుల్లో ద్వారా వంద నుంచి 120 మందిని ఎమ్మెల్యే వద్దకు తీసుకెళ్లి కండువాలు కప్పించి ఫోటోలు తీసి అధికార పార్టీలోకి చేరినట్లు కొన్ని పత్రికల్లో తప్పుడు వార్తలు రాయించుకున్న అధికార పార్టీ నాయకులు వారి పరువుతో పాటు ఎమ్మెల్యేను సైతం బురిడి కొట్టించి ఎమ్మెల్యేకు మండలంలో, నియోజకవర్గంలో పరువు పోయేలా చేసిన నాయకులను వారు కాబట్టి చూస్తూ ఉంటున్నారు. అదే మా పార్టీ వాళ్లని అయితే వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని అన్నారు. ఏది ఏమైనా ఇలాంటి తప్పుడు ప్రచారం మానుకోకపోతే అధికార పార్టీ నాయకులు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

# దళిత బంధు యూనిట్లు పరిశీలన

చుంచుపల్లి, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:
మండలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకంలో లబ్ధిపొంది యూనిట్లు నెలకొల్పిన వారితో జెడ్పీ సీఈవో విద్యాలత మాట్లాడారు. యూనిట్ల నిర్వహణ, వారు ఎంచుకున్న యూనిట్ వారికి ఎలా ఉపయోగపడుతుందో అడిగి తెలుసుకున్నారు. మండల స్థాయిలో ఎన్నికైన 3 ట్రాన్స్‌పోర్ట్ సెక్టార్, 3 బిజినెస్ సెక్టార్ 1 మినీ డైరీ యూనిట్లను స్వయంగా పరిశీలించారు. లబ్దిదారులకు అందజేసిన యూనిట్ల ద్వారా నిత్య జీవితానికి ఎంతో ఆర్థిక స్వావలంభన చేకూరుతుందని అన్నారు. ఎంపీడీవో రమేష్, ఎంపీవో సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ రఫీ, జెడ్పీ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.







## వచ్చే నెల 23న రాష్ట్రస్థాయి డాన్స్ పోటీలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:



దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వచ్చేనెల 23వ తేదీన కొత్తగూడెంలో రాష్ట్రస్థాయి డాన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కల్యాణ్ సుమిత్రా ఎంటర్టైన్‌మెంట్, టీఎంటీడీఏ ప్రతినిధులు తెలిపారు. ఈ పోటీలు నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు జరుగుతుందని, దివ్యాంగుల డాన్స్ పోటీలు ఆరు సంవత్సరాలనుంచి జరుపుకుంటున్నామని, ఈ సారి 7వ వార్షికోత్సవంలో అడుగుపెడుతున్నందు ఈ కార్యక్రమానికి సైరా అని నామకరణం చేసినట్లు తెలిపారు. మంగళవారం ఇందుకు సంబంధించిన సైరా టైటిల్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. మాజీ కౌన్సిలర్ కనుకుంట్ల కుమార్, నిర్వాహకులు కల్యాణ్, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోలీసుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:



పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ఉదయం 10 గంటలకు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నుంచి ఈ ర్యాలీ ప్రారంభం అవుతుందని, జాతీయ రహదారి మీదుగా లక్ష్మీదేవిపల్లి మండలం సెంట్రల్ పార్కు వరకు కొనసాగుతుందని, పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని డీఎస్పీ కోరారు.

## వింత వ్యాధి నుంచి పశువులను కాపాడాలి

పాల్వంచ రూరల్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:
పాల్వంచ ప్రాంతంలో వింత వ్యాధి సోకి పశువులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని, రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, ఈ వ్యాధి నుంచి పశువులను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు,. మంగళవారం పాల్వంచ మండలంలోని జగన్నాథపురం సొసైటీ మాజీ డైరెక్టర్ గంధం పెద్ద రామయ్య ఆవులు శరీరం నిండా దద్దులు ఉండటాన్ని గ్రహించి కొత్వాలకు తెలిపారు. వెంటనే కొత్వాల అక్కడకు చేరుకొని ఆవుల వ్యాధిని పరిశీలించి పశుసంవర్ధక శాఖ అధికారులు ఏడీఏ డాక్టర్ సత్యప్రసాద్, ఇంచార్జి డాక్టర్ రవీందర్‌తో మాట్లాడారు. దద్దుర్లు రావడానికి పశువులకు 104 నురంచి 105 వరకు జ్వరం ఉందని, నాలుగు రోజులు తర్వాత దద్దుర్లు వస్తాయని అన్నారు. రైతులు వ్యాధిసోకిన పశువులను విడిగా ఉంచాలని, ఈగలు,ద ఓమలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గంధం పెద్ద రామయ్య, వెంగళరావు, నరసింహారావు, వెంకట్రావ్, కల్వకుర్తి వెంకటేశ్వర్లు, బానోత్ సాయిరాం, ఉడుగుల రాము పాల్గొన్నారు.



## ఘనంగా దీపావళి సంబరాలు

ములకలపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త :
ములకలపల్లి మండలంలో సోమవారం దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి. దీపావళి పండుగ సందర్భంగా యువకులు, చిన్నారులు టపాసులు కాల్చి ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. రాత్రి సమయంలో మహిళలు తమ ఇళ్ల ముంగిట దీపాలను వెలిగించి ఇల్లంతా దీపాలతో అలంకరించారు. యువకులు, చిన్నారులు తమ ఇళ్ల ముంగిట బాణసంచా కాల్చుతూ సందడి చేయడంతో పండుగ వాతావరణం చోటుచేసుకుంది. మండలంలోని గ్రామాల్లో దీపాల పండుగను ప్రజలు ఘనంగా జరిపారు.



## ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాల కోసం అడ్మిషన్ స్పెషల్ డ్రైవ్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:
తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో 2022-23 సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు డీఈవో సోమశేఖరశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చేనెల 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ఉంటుందని, ఆసక్తి ఉన్న అభ్యాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అడ్మిషన్లు పొందాలని చెప్పారు. ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ మద్దినేని పాపారావు - 8008403522 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:
స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను అతిథి అధ్యాపకుల ఉద్యోగాల కోసం మహిళా అభ్యర్థుల నుంచి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శారద తెలిపారు. స్టాటిస్టిక్స్ 1, కామర్స్ 1, ఎలక్ట్రానిక్స్ 1, హిస్టరీ 1, గణితంలో 1 పోస్టులను భర్తీ చేయనున్నామని, ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు, ఓసీలు 55 శాతం మార్కులు ఉండాలని, బోధన అనుభవం కలిగిన వారు అర్హులన్నారు. ఈ నెల 29న ధరఖాస్తులు చేసుకోవాలని, 31వ తేదీన ఇంటర్వ్యూలు ఉంటాయని చెప్పారు.

## పట్టణంలో ఘనంగా దీపావళి సంబురాలు

పాల్వంచ, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:





పట్టణంలో దీపావళి సంబురాలు ఘనంగా జరిగాయి. పాల్వంచలోని గణేష్ సాయి కాంప్లెక్స్‌లో దీపావళి పటాసులు వెలిగించారు. వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, రాజ్యలక్ష్మీ, దోగిపర్తి నగేష్, శ్వేత, సాయిలిఖిత్, సాయి వర్షిత్, ప్రేంకుమార్‌లు పాల్గొని పటాకులు కాల్చారు. అదే విధంగా రేణుక అపార్ట్‌మెంట్‌లో టీఆర్ఎస్‌పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్ కుటుంబ సమేతంగా వేడుకల్లో పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

కొత్తగూడెం, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:
అనునిత్యం పెరుగుతున్న సైబర్ నేరాల నుంచి అప్రమత్తంగా ఉండాలని జిల్లా షీటీం పోలీస్ అధికారి రమాదేవి అన్నారు. రామవరంలోని మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో మంగళశారం జరిగిన సైబర్ నేరాల అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకు అధికం అవుతున్నందున ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, మన చుట్టూ ఉన్న వారిని కూడా అప్రమత్తం చేయాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీని ఎవరితోను పంచుకోరాదని అన్నారు. చదువుకునే అమ్మాయిలు అబ్బాయిలతో చాటింగ్ చేయడం ఫేస్‌బుక్‌లో మీ వ్యక్తిగత సమాచారాన్ని పొందుపర్చడం ముఖ్యంగా ఫోటోలు పెట్టడం పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. అమ్మాయిలు ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే షీటీం నంబర్ 790114 5721 నంబర్ కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, హెచ్ఎం పర్వీన్ సుల్తానా, నీలా, లక్ష్మీ, ప్రసన్న, అబ్దుల్ బాసిత్, అబ్దుల్ జబ్బార్‌లు పాల్గొన్నారు.



## ఘనంగా దీపావళి సంబురాలు

కొత్తగూడెం, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:
జిల్లాకేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో దీపావళి సంబురాలు ఘనంగా జరిగాయి. కుటుంబ సమేతంగా ప్రజలు దీపావళి వేడుకలు జరుపుకున్నారు. బాణసంచాలు కల్చి వేడుకలు జరుపుకున్నారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా వేడుకలు జరిగాయి.



# సంబురంగా దీపావళి వేడుకలు



**కొత్తగూడెం, అక్టోబర్ 25 – ప్రభాతవార్త:**
దివ్య కాంతుల దీపావళి సంబురాలో జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటేలా జరిగాయి. ఇళ్ల ముంగిళ్లను బంతిపూలు, ముగ్గులతో అలంకరించారు. మట్టి ప్రమీదలతో పాటు విద్యుత్ ప్రమీదలను ఇళ్ల ముందు అలంకరించి వెలిగించడంతో మిరుమిట్లు గొలిపే విధంగా అమావాస్య చీకటిని పారద్రోలే విధంగా పండుగ జరిగింది. చిన్నా పెద్దా అందరూ కలిసి బాణసంచాలు కాల్చడంతో ఆకాశం అంతా నక్షాతలతో నిండిపోయి నట్లుగా కొద్దిసేపు కనిపించింది. ఏ వీధికి వెల్లిని లక్ష్మీబాంబ్... ఆటమ్ బాంబ్... 100 వాలా... 7 షాట్, 3 షాట్... ఇలా రకరకాల బాంబులను పేల్చడం తో ఆ వాడ అంతా మోతమోగిపోయింది. అదే విధంగా కుటుంబ సమేతంగా నూతన వస్త్రాలు ధరించి భక్తిశ్ర ద్దలతో నోములు, లక్ష్మీ పూజలు చేశారు. పూజారులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి తీర్ధ ప్రసాదాలు అందించారు.

**– దీపావళి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా**

నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు దీపావళి సంబురాల్లో పాల్గొన్నారు. పాత పాల్వంచలోని తన స్వగృహంలో ఆయన సతీమణి పద్మావతితో కలిసి బాణసంచా కాల్చారు. నియోజకవర్గ ప్రజలకు ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయమే దీపావళి అని అన్నారు. దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, సుఖసంతోషాలతో ఉండాలని చెప్పారు.

**– బాణసంచాలు కాల్చిన చైర్‌పర్సన్ సీతాలక్ష్మీ**

మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 6వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ తన నివాసంలో దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. చిన్నపిల్లలతో కలిసి దీపాలు వెలిగించి బాణసంచా కాల్చి దీపావళి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతీ కుటుంబంలో ఈ పండుగ వెలుగులు విరజిమ్మాలని, చెడుపై మంచి విజయం సాధించిన ఈ దీపావళిని అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ మరొకసారి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.



# పటాకుల మోతలు, వెలుగుల దీపాలు

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్25ః**

మండలంలోని దీపావళి పండుగను ప్రజలు అత్యంత ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఇళ్లలో బొమ్మల కొలువులు ఏర్పాటు చేసుకుని నూనే దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలుతో ఇంట్లోకి లక్ష్మీదేవిని ఆహ్వానించారు. ఇంటిల్లి పాది పటాకులు కాల్చి దీపాంతలు వెలిగించి ఆనందంగా దీపావళి జరుపుకున్నారు. మనిషి జీవితానికి అద్దం పట్టే చీకటి వెలుగుల రంగేళి దీపావళి పటాకులు, దీపాల వెలుగులతో ప్రజలు సందడి చేశారు. చిన్న పెద్ద అందరూ ఆనందంతో పటాకులు కాల్చారు. ఇండ్ల ముంగిట దీపాలు వెలిగించి కొత్త దుస్తులు ధరించి పండుగ జరుపుకున్నారు. ప్రభుత్వ విప్, పినపాక



ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హైదరాబాద్‌లో తన కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి పండుగ జరుపుకున్నారు.

# పాక్షిక సూర్యగ్రహణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంను పాక్షిక సూర్య గ్రహణం సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటల నుండి దేవస్థాన అర్చకులు, అధికారుల సమక్షంలో మూసివేశారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి.శివాజీ మాట్లాడుతూ .. దక్షిణ భారతదేశంలో హిందువుల పాలిట ఆరాధ్యదైవమైన శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంను సూర్యగ్రహణం కారణంగా పూర్తిగా మూసివేయడం జరుగుతుందని, గ్రహణం అనంతరం వేదపండితుల ఆధ్వర్యంలో దేవస్థాన ప్రాంగణం మొత్తం శుద్ధి చేసి బుధవారం ఉదయం నుండి భక్తులకు దర్శనసౌకర్యం కల్పించడం జరుగుతుందని, ఈ అసౌకర్యాన్ని భక్తులు గుర్తించాలని తెలియజేశారు. సూర్యగ్రహణం అనంతరం మంగళవారం రాత్రి 7.15 గంటలకు రామాలయం తలుపులు తెరిచి శుద్ధి కార్యక్రమాలు, సంప్రోక్షణ చేపట్టారు. నేటి తెల్లవారుజాము నుండి భక్తులకు దర్శనార్ధం అనుమతించనున్నట్లు ఆలయ అధికారులు తెలియజేశారు.

**–అనుబంధ ఆలయాలు, ఇతర దేవాలయాలు**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయాలైన శ్రీయోగానందలక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయం, శ్రీఅభయాంజనేయస్వామి వారి దేవాలయం, శ్రీరంగనాయకుల గుట్టపై గల శ్రీకుసుమహరినాథబాబా వారి దేవాలయాలతో పాటు దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం తలుపులు కూడా పాక్షిక సూర్యగ్రహణం కారణంగా మూసివేశారు. అదేవిధంగా పట్టణంలోని హరిహరఅయ్యప్పస్వామి వారి క్షేత్రం, శ్రీకనకదుర్గమ్మవారి దేవాలయం, అహోబిలమఠం, అంబాసత్రంలోని బాలత్రిపురసుందరీదేవీ దేవాలయం, తాతగుడి సెంటర్‌లోని శ్రీఆంజనేయస్వామి వారి దేవాలయాలు తలుపులు కూడా మూసివేశారు. గ్రహణం విడిచిన అనంతరం దేవాలయాలను శుద్ధి చేసి యధావిధిగా దర్శనాలు జరుగుతాయని దేవస్థానాలు అర్చకులు, అధికారులు తెలియజేశారు.

# అరుదైన సూర్యగ్రహణం...

**ఖమ్మం (కల్చరల్), అక్టోబర్ 9, ప్రభాతవార్త**

22ఏళ్ళ తర్వాత అరుదుగా వచ్చిన సూర్యగ్రహణం కనువిందు చేసింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రధాన దేవాలయాలు భద్రాద్రి కూసుమంచి గణపేశ్వరాలయం, జీళ్ళచెర్వు ఆలయం, శివాలయం, లక్ష్మీనర్సింహాస్వామి, స్తంభాద్రి పాటు జిల్లాలోని రామాలయాలు, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయాలు, సాయిబాబా దేవాలయం, గుంటు మల్లేశ్వర దేవాలయంతో పాటు పలు దేవాలయాలు మూసివేశారు. తెలుగు రాష్ట్రాల్లో సూర్యాస్తమయ సమయంలో సాయంత్రం 4:59నుంచి ప్రారంభమై 5:48 గంటల వరకు కొనసాగింది. దాదాపు గంటకు పైగా సూర్యగ్రహణాన్ని పిల్లలు, పెద్దలు, ఆసక్తి కలిగిన వారందరూ ఈ అరుదైన దృశ్యాలను చూసి వావ్ అద్భుతంగా ఉందంటూ సంబరపడిపోయారు. పాక్షిక సూర్యగ్రహణం పట్టబోతుంది. ఎక్కడ చూసిన అంతటా ఇదే చర్చ ఏలా ఉండాలి. ..? ఏలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి...? గ్రహణం సమయంలో సూర్య రష్మీ మనపై పడతే ఏమైన కీడు జరుగుతుందా..? ఇలా అందరి మదిలో ఎన్నో ప్రశ్నలు మొదలయ్యాయి. వామ్మో ఇదంతా మనకెందుకు వచ్చిన లొల్లి అంటూ జనం ఇండ్ల నుంచి బయటకు వెళ్ళేందుకు భయపడిపోయారు. సూర్యగ్రహణం ప్రభావంతో దాదాపు ప్రధాన కూడళ్ళు నిర్మానుష్యంగా మారాయి. వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు స్తంభించాయి. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, బ్యాంకులు ఆ సమయానికి మూతపడ్డాయి. అరుదైన ఈ సూర్యగ్రహాణాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున డాబాలపై చేరి ఎక్సరే ఫిలింలు, నల్లటి కండ్ల అద్దాలు, ఇతర పరికరాలతో సూర్యగ్రహణాన్ని వీక్షించారు. సూర్యగ్రహణం అనంతరం దేవాలయాలను శుద్ధి చేశారు. ఇండ్లను శుభ్రపరచుకున్నారు. ప్రత్యేక స్నానాలను ఆచరించి ఇష్ట ధైవాన్ని కొలుచుకున్నారు.

## రెబ్బవరంలో దారుణం

(మొదటి పేజీ తరువాయి..)

సంబంధం పెట్టుకున్నాడనే కారణంతో అన్న అతి కిరాతకానికి పాల్పడ్డాడు. వైరా మండలం రెబ్బవరం గ్రామంలో సోమవారం ఈ ఘటన చోటు చేసుకుంది. రెబ్బవరంకు చెందిన సర్పంచ్ సాదం రామారావు, సాదం రామకృష్ణ, సాదం నరేష్ అన్నదమ్ములు. రామకృష్ణ, నరేష్ తన తల్లి సుబ్బమ్మతో కలిసి ఒకే ఇంట్లో ఉంటున్నారు. రామకృష్ణ, నరేష్‌లకు పెళ్లి కాగా నరేష్ భార్య రెండేళ్ళ క్రితం అతనిని వదిలి వెళ్లింది. గత పది రోజులు క్రితం తన భార్యతో నరేష్ అత్యంత సన్నిహితంగా ఉండటాన్ని రామకృష్ణ చూశాడు. దీంతో ఆగ్రహించిన రామకృష్ణ తమ్ముడు నరేష్‌ను హత్య చేయాలని పథకం రచించాడు. రెండు రోజుల క్రితం రామకృష్ణ భార్య తన పుట్టిల్లు అయిన రాజమండ్రికి వెళ్లింది. అదేవిధంగా తల్లి సుబ్బమ్మ దీపావళి పండుగకు తన కూతురి ఇంటికి వెళ్లింది.

ఆదివారం రాత్రి నరేష్, రామకృష్ణ ఇద్దరూ కలిసి గ్రామంలో మద్యం త్రాగారు. సోమవారం తెల్లవారుజామున రామకృష్ణ నిద్రలో ఉండగా నరేష్ లేపి నిన్ను చంపుతాను అని చెప్పి గొడ్డలితో నరేష్‌ను విచక్షణా రహితంగా దాడి చేశాడు. మెడభాగం దాడి చేయడంతో నరేష్ అక్కడికక్కడే మృతి చెందాడు.

ఈ విషయాన్ని తెలుసుకున్న వైరా సబ్ ఇన్స్‌పెక్టర్ శాఖమూరి వీరప్రసాద్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రాధమిక విచారణలో తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకోవడం వలనే తన తమ్ముడు నరేష్‌ను చంపానని రామకృష్ణ తెలిపాడు. వైరా ఎస్సై శాఖమూరి వీరప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వారికి అట్ట..! వీరికి ఇట్ట..!!

**- ఓ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టైంటేబుల్ గందరగోళం**

**- వివాదాస్పందంగా మారిన ఓ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిస్థితి..?**

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

ఏ పాఠశాలైనా టైం టేబుల్‌ను ఉన్న ఉపాధ్యాయులను సబ్జెక్టుల వారీగా తయారీ చేస్తారు. ముఖ్యమైన సబ్జెక్టులకు పాఠశాలలో పెద్ద తరగతులకు ఉదయం ఫస్ట్ పిరియడ్ కేటాయిస్తారు. ఆ తర్వాత ప్రాధాన్యత వారీగా ఆయా సబ్జెక్టులను ఇస్తూ అందరు ఉపాధ్యాయులకు సమాన న్యాయం చేస్తూ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టైంటేబుల్ తయారీ చేస్తారు. కానీ.. అక్కడ అది జరగడం లేదట. పురుష ఉపాధ్యాయులకు ఉదయం షిప్టులోనే టైంటేబుల్ తయారీ చేసి, మహిళా ఉపాధ్యాయులకు మాత్రం సాయంత్రం షిప్టులో టైంటేబుల్ కేటాయించారట. ఇదేంటని ప్రశ్నించే పరిస్థితి లేక ఆ మహిళా ఉపాధ్యాయులు మిన్నకుంటున్నారట. ఎందుకంటే పురుష ఉపాధ్యాయులు ఉదయం పాఠాలు చెప్పేసి సాయంత్రానికి యగనామం పెడుతున్నారని వినికిడి. ఉదయం వచ్చిన మహిళా ఉపాధ్యాయులు సాయంత్రం వరకు ఉండి వెళ్లాల్సిన పరిస్థితి. ఈ సంఘటన ఇల్లెందు నియోజకవర్గంలోని ఓ మండలంలో చోటు చేసుకున్నట్లు ఆనోట ఈనోట తెలిసి చివరకు బయటకు వచ్చి రగడగా మారిందని సమాచారం. ఇల్లెందు–కొత్తగూడెం ప్రధాన రహదారిలో రహదారికి పక్కనే ఉన్న ఓ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతుందని తెలిసింది. ఇదంతా ఊరికే బయటకు రాలేదు. ఓ ఉపాధ్యాయుడు విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని వెలుగులోకి రావడంతో ఆ పాఠశాల విద్యార్థినుల తల్లిదండ్రులు ఆ పాఠశాలకు వెళ్లి గొడవ చేయడంతో ఆ మండలంలోని ఎంఈవో విచారణ చేసి నివేదిక జిల్లా విద్యాశాఖాధికారికి నివేదిక పంపడంతో విచారించిన డీఈవో ఆ ఉపాధ్యాయున్ని సస్పెండ్ చేశారు. సస్పెండు చేశాక అసలు విషయం వెలుగు చూసిందని చెవులు కొరుక్కుంటున్నారు. అసలు ఆ ఉపాధ్యాయుడు ఏమీ చేయలేదు. ఎందుకు సస్పెండ్ చేశారు. ఆయనను మళ్లీ మా పాఠశాలకు తీసుకొని రావాలంటూ కొందరు తల్లిదండ్రులు మంగళవారం ఆ పాఠశాలకు వెళ్లి నానా హంగామా చేశారని వినికిడి. దీనితో ఎందుకు ఇలా చేస్తున్నారు. మొన్న ఆ ఉపాధ్యాయున్ని సస్పెండు చేయాలన్న వారే ఇప్పుడు ఎందుకు ఇలా చేస్తున్నారని ఆ గ్రామంలో చర్చ జరిగింది. అప్పుడు అసలు విషయం వెలుగు చూసిందని తెలుస్తుంది. వచ్చిందల్లా టైంటేబుల్ ద్వారానే అని. వారికి అట్ట.. వీరికి ఇట్ట.. ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. టైంటేబుల్ అందరు ఉపాధ్యాయుల సమక్షంలో ఏఏ తరగతికి ఎంత ప్రాధాన్యత ఇవ్వాలి. వారానికి ఎన్ని పిరియడ్స్ కేటాయించాలనేది ఉంటుంది. కానీ.. ఇక్కడ జరగలేదట. ఉదయం పాటాలు చెప్పిన వారు ఇక ఇంటికి వెళ్ల వచ్చుట. సాయంత్రం పిరియడ్స్ ఉన్న వారు మాత్రం ఉదయం వచ్చి సాయంత్రం వరకు ఉండాలట ఇదేంటి అని ప్రశ్నించే హక్కు అక్కడ లేదట. తరచూ తనిఖీలు చేసే విద్యాశాఖాధికారులు ఏం పరిశీలిస్తున్నారు. ఎందుకు ఈ వివక్ష అనేది గమనించ లేదా అర్థం కాని ప్రశ్న. దీనికి తోడు ఆ ఉపాధ్యాయుడు సస్పెండు కాక ముందు మండల కేంద్రంలో ఓ గూడుపుటాని జరిగి ఆయన వద్ద భారీ మొత్తంలో లాగేసి సొమ్ము చేసుకున్నారని వినికిడి కూడా సమాచారం. పాఠశాలలో జరిగిన విషయం బయటకు తెలియకుండా ఉంచేందుకు తామున్నామని తెలిపినా చివరకు ఆయన సస్పెండు కాక తప్పలేదు. సొమ్ము పోయే దిమ్మ తిరిగే అన్న చందం ఆ ఉపాధ్యాయునికి దక్కింది. ఆ టైంటేబుల్ వ్యవహారం ఏంటి ఎందుకు ఆ పాఠశాలలో జరుగుతుందనేది ఆ మండల, జిల్లా విద్యాశాఖాధికారులు కాస్త దృష్టి సారిస్తే భాగు అనడం విశేషం.

# నేటి నుండే కార్తీకమాసం ప్రారంభం



## కార్తీకమాసం విశిష్టత

వైరా, అక్టోబర్25, ప్రభాతవార్త:

నేటి నుండి కార్తీకమాసం మొదలై శరదృతువు ఉత్తర భాగంలో వచ్చే కార్తీకమాసం నెల రోజులు పర్వదినాలే. కార్తీకంలో తెల్లవారు జామునే లేచి తలారా స్నానం చేసి శుభ్రమైన దుస్తులు ధరించి తులసికోట ముందు భగవన్నామ సంకీర్తన చేస్తూ ధూన, దీప నైవేద్యాలు సమర్పిస్తారు. ఇలా చేస్తే మనసంతా ఆధ్యాత్మిక పరిమళాలతో నిండి అలౌకికమైన విజ్ఞపు నరసింహరాజు అనిర్వచనీయమైన ఆనందం కలుగుతుంది. మామూలు రోజుల్లో భగవదారాధన మీద అంతగా శ్రద్ధ పెట్టని వారు, గుడిలో కాలు పెట్టని వారిని సైతం పవిత్రమైన ఆధ్యాత్మిక వాతావరణమే గుడికి తీసుకెళుతుంది. వారిని దేవుని ముందు కైమోడ్చేలా చేసి పాపాలు పటాపంచలు చేసి మోక్షప్రాప్తి కలిగిస్తుంది ఈ మాసం. అందుకే ఇది ముముక్షవుల మనసెరిగిన మాసంకార్తీకమాస మహాత్మ్యాన్ని మొదటగా వశిష్ట మహర్షి జనక మహారాజుకు వివరించగా శౌనకాది మునులకు సూతుడు మరింత వివరంగా చెప్పాడు. కార్తీకమాసంలో అర్చనలు, అభిషేకాలతో పాటు, స్నానదానాదులు కూడా అత్యంత విశిష్టమైనవే. నదీస్నానం, ఉపవాసం, దీపారాధన, దీపదానం, సాలగ్రామ పూజ, వన సమారాధనలు ఈ మాసంలో ఆచరించదగ్గ విధులు. కార్తీకమాసంలో శ్రీమహావిష్ణువు చెరువుల్లో, దిగుడు బావుల్లో, పిల్ల కాల్వల్లోను నివసిస్తాడు. అందుకే ఈ మాసంలో వాపీ, కూప, తటాకాదుల్లో స్నానం చేయడం ఉత్తమం. కుదరని పక్షంలో సూర్యోదయానికి ముందే మనం స్నానం చేసే నీటిలోనే గంగ, యమున, గోదావరి, కృష్ణ, కావేరి, నర్మద, తపతి, సింధు మొదలైన నదులన్నింటి నీరు ఉందని భావించాలి. కార్తీకమాసంలో దశమి, ఏకాదశి, ద్వాదశి తిథుల్లో శ్రీమహావిష్ణువును తులసిదళాలతోటి, కమలాలతోటి పూజిస్తే జీవించనన్నాళ్ళు ధనానికి లోటు లేకుండా ఉండి సమస్త సౌఖ్యాలు కలగడంతో పాటు అంత్యమున జన్మరాహిత్యం కలుగుతుందంట. అదేవిధంగా ఆరుద్ర నక్షత్రం రోజున, మాసశివరాత్రినాడు, సోమవారం నాడు, కార్తీక పున్నమి నాడు, రుద్రాభిషేకం చేసి బిల్వదళాలతోను, రుద్రాక్షలతోను పూజించిన వారికి అనంతమైన సౌఖ్యాలతో పాటు అంత్యమున శివసాయుజ్యం పొందుతారని కార్తీక పురాణం చెబుతుంది. ఈ మాసంలో ప్రతిరోజు పుణ్యప్రదమైనదే. అయితే ఏ తిథిన ఏమి చేస్తే మంచిదో తెలుసుకొని దాని ప్రకారం ఆచరిస్తే మరిన్ని ఉత్తమ ఫలితాలు కలుగుతాయి. కార్తీక శుద్ధ పాఢ్యమి: తెల్లవారుజామునే లేచి విజ్ఞపు నరసింహరాజు స్నానం చేసి అందుబాటులో ఉన్న ఏదైనా ఆలయానికి వెళ్లి నేను చేయదలచుకున్న కార్తీక వ్రతం నిర్విఘ్నంగా సాగేటట్లు అనుగ్రహించమని ప్రార్ధించి సంకల్పం చెప్పుకుని ఆకాశ దీపాన్ని సందర్శించుకోవాలి.

విధియ: ఈ రోజు సోదరి ఇంటిల్లి ఆమె ఆమె చేతి భోజనం చేసి కానుకలు ఇచ్చి వచ్చిన వారికి యమగండం వాటిల్లిందని పురాణోక్తి.

తదియ: అమ్మ వారికి కుంకుమ పూజ చేయించుకోవడం వలన సౌభాగ్య సిద్ధి.

చవితి: కార్తీక శుద్ధ చవితి నాగులచవితి సందర్భంగా సుబ్రమణ్యేశ్వరునికి పుట్టలో పాలు పోయాలి.

పంచమి: దీనికి జ్ఞాన పంచమి అని పేరు. ఈ రోజు సుబ్రమణ్య ప్రీత్యర్థం అర్చనలు చేయించుకున్న వారికి జ్ఞానవృద్ధి కలుగుతుంది.

షష్టి: నేడు బ్రహ్మచారికి ఎర్రని కండువ దానం చేస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని ప్రతీతి.

సప్తమి: ఈ రోజు ఎర్రని వస్త్రంలో గోధుమలు పోసి దానమివ్వడం వలన ఆయుష్ వృద్ధి చెందుతుంది.

అష్టమి: ఈ గోపాష్టమి నాడు చేసే గోపూజ విశేష ఫలితాలనిస్తుంది.

నవమి: నేటి నుంచి మూడు రోజులపాటు విష్ణు త్రిరాత్ర వ్రతాన్ని ఆచరించాలి.

దశమి: ఈ రోజు రాత్రి విష్ణుపూజ చేయాలి.

ఏకాదశి: ఈ ఏకాదశికే బోధనైకాదశి అని పేరు. ఈ రోజు విష్ణుపూజ చేసిన వారికి ఉత్తమ గతులు కలుగుతాయి.

ద్వాదశి: ఈ రోజు క్షీరాబ్ది ద్వాదశి. నేటి సాయంకాలం ఉసిరి యొక్క తులసి మొక్కల వద్ద దామోదరుని ఉంచి పూజ చేసి దీపాలు వెలిగించడం సర్వపాపాలను నశింపజేస్తుంది.

త్రయోదశి: ఈ రోజు సాలగ్రామ దానం చేయడం వలన సర్వ కష్టాలు దూరమవుతాయి.

చతుర్ధశి: పాషాణ చతుర్దశి వ్రతం చేసుకునేందుకు మంచిది.

కార్తీక పూర్ణిమ: మహా పవిత్రమైన ఈ రోజు నదీస్నానం చేసి శివాలయం వద్ద జ్వాలాతోరణ దర్శనం చేసుకోవడం వలన సర్వపాపాలు ప్రక్షాళనమవుతాయి.

కార్తీక బహుళ పాఢ్యమి: ఈ రోజు ఆకుకూర దానం చేస్తే శుభం.

విదియ: వన భోజనం చేయడం విశేష ఫలాలనిస్తుంది.

తదియ: పండితులకు, గురువులకు తులసి మాలను సమర్పించడం వలన తెలివితేటలు వృద్ధి అవుతాయి.

చవితి: పగలంతా ఉపవసించి సాయంత్రం వేళ గణపతిని గరికతో పూజించి ఆ గరికను తలగడ క్రింద పెట్టుకొని పడుకుంటే దుస్వప్న దోషాలు తొలగి సకల సంపదలూ కలుగుతాయి.

పంచమి: చీమలను నూకలు చల్లడం, శునకాలకు అన్నం తినిపించడం శుభ ఫలితాలనిస్తుంది.

షష్టి: గ్రామదేవతలకు పూజ జరిపించడం మంచిది.

సప్తమి: జిల్లేడు పూలతో గుచ్చిన దండను ఈశ్వరునికి సమర్పిస్తే సంపదలు వృద్ధి అవుతాయి.

అష్టమి: కాలభైరవాష్టకం చదివి గారెలతో దండ చేసి కాల భైరవానికి(కుక్కకు) సమర్పించడం వలన ధనప్రాప్తి కలుగుతుంది.

నవమి: వెండి లేదా రాగి కలశంలో నీరు పోసి పండితునిఇకి దానమిస్తే పితృదేవతలు తరిస్తారు.

దశమి: ఈ రోజు అన్న సంతర్పణ చేస్తే విష్ణువుకు ప్రీతిపాత్రులై కోరికలు తీరతాయి.

ఏకాదశి: విష్ణాలయంలో దీపారాధన, పురాణ శ్రణం, పఠనం, జాగరణ విశేషఫల ప్రదం.

ద్వాదశి: అన్నదానం లేదా స్వయంపాకం సమర్పించడం శుభప్రదం.

త్రయోదశి: నవగ్రహారాధన చేయడం వలన గ్రహదోషాలు తొలగుతాయి.

చతుర్ధశి: ఈ మాస శివరాత్రి నాడు చేసే ఈశ్వరార్చన, అభిషేకం అపమృత్యుదోషాలను, గ్రహబాధలను తొలగిస్తాయి.

అమావాస్య: నేడు పితృదేవతల పేరిట అన్నదానం లేదా ఉప్పు పప్పుతో కూడిన సమస్త సంబరాలను దానం చేయడం వలన పెద్దలకు నరక బాధ తొలగి, స్వర్గసుఖాలు కలుగుతాయి.

ఈ మాసంలో చేసే స్నాన, దాన, జపాల వలన అనంతమైన పుణ్యఫలాలు ప్రాప్తిస్తాయి. అయితే అలారోజూ చేయలేని వారు కనీసం ఏకాదశి, ద్వాదశి, పూర్ణిమ సోమవారాల్లో లేదా ఒక్క పూర్ణిమ లేదా కనీసం ఒక్క సోమవారం నాడు అయినా సరే నియమ నిష్టలతో ఉపవాసం ఉండి గుడికి వెళ్లి దీపం వెలిగిస్తే లభించే పుణ్యఫలాలన్ని వర్ణించడం తనవలన కాదని బ్రహ్మ చెప్పాడు. కార్తీకపౌర్ణమి నాడు పగలంతా ఉపవాసముండి రుద్రాభిషేకం చేయించి శివాలయంలో మట్టి ప్రమిదలో 365 ఒత్తులను ఆదు నేతితో వెలిగిస్తే సమస్త పాపాలూ భస్మీపటలమై ఇహలోకంలో సర్వసౌఖ్యాలను అనుభవించి అంత్యంలో పుణ్యలోకాలు పొందుతారని కార్తీక పురాణంలోని అనేక గాథలు, ఇతివృత్తాలు, ఉప కథలను బట్టి తెలుస్తుంది. క్షీరాబ్ది ద్వాదశి వ్రతం, సత్యనారాయణస్వామి వ్రతం, కేదారేశ్వర వ్రతం, కార్తీక మాసంలో చేసుకునే వ్రతాలు. గడపదాటి వెళ్లని వారు సైతం కార్తీక మాసంలో వన సమారాధనలో వన సమారాధనలో ఉసిరిగ చెట్టు నీడన సాలగ్రామ రూపంలో శ్రీహరిని పూజించి శక్తి కొలది బ్రాహ్మణ సమారాధన చేసిన వారిని యముడు కన్నెత్తి కూడా చూడలేదని కార్తీక పురాణం బోధిస్తుంది. వనభోజనం చేయడం వలన సకల పాపాలు తొలగిపోయి విష్ణు సాయుజ్యం పొందుతారు. కార్తీకమాసంలో వనభోజనం ఎవరు చేస్తారో, పురాణం ఎవరు వింటారో వారికి ఉత్తమ గతులు కలగడంతో పాటు హోమం చేసేటప్పుడు జపం చేసేటప్పుడు, దేవతార్చన సమయంలో పితృతర్పణ సమయంలో, భ్రష్టులు, చండాలురు, సూతకం ఉన్న వాళ్ళ మాటలు వినడం వలన కలిగే పాపాలు తొలుగుతాయి. కార్తీకమాసం విష్ణు స్వరూపమని విష్ణు భక్తులు, కాదు ఈశ్వరార్చనే ప్రశస్తమని శివభక్తులు భావిస్తారు. ఒకరకంగా ఆ ఇరువురిదే వాదనా సరైనదే. ఎలాగంటే ఈ మాసం శివకేశవులకిరువురికీ ప్రీతి పాత్రమైనదే. తామసం కలిగించే ఉల్లి, వెల్లుల్లి, మద్యం, మాంసం జోలికి పోరాదు. ఎవ్వరికీ ద్రోహం చేయరాదు. పాపాపు ఆలోచనలు చేయకూడదు. దైవదూషణ తగదు. దీపారాధనలకు తపనప నువ్వుల నూనెను ఇతరత్రా అవసరాలకు ఉపయోగించరాదు. మినుములు తినకూడదు. నలుగు పెట్టుకొని స్నానం చేయరాదు. కార్తీక వ్రతం పాటించేవారు ఆ వ్రతం చేయని వారు చేతి వంట తినరాదు. ఈ మాసంలో చేసే ఉపవాసం, జాగరణ, స్నానం, దానం మామూలుగా చేసేటప్పటి కంటే ఎన్నో రెట్లు అధిక ఫలాన్నిస్తాయి. విష్ణువును తులసి దళాలు, మల్లి, కమలం జాజి, అవిసె పువ్వు. గరిక, దర్భలతోను, శివుని బిల్వదళాలతోను, జిల్లేడు పూలతోను అర్పించిన వారికి ఇహపర సౌఖ్యాలతో పాటు ఉత్తమ గతులు కలుగుతాయి. శక్తి లేని వారు ఉదయం స్నానం, జపం, దేవతారాధన, యధావిధిగా చేసి మధ్యాహ్న భోజనం చేసి, రాత్రికి మాత్రం భోజనం చేయకూడదు. పాలు, పండ్లు తీసుకోవచ్చు.

# సంఘ సభ్యులకు నేను టోకరా పెట్టలేదు

**-నాపై వచ్చిన వార్తలు అవాస్తవం ..**

**-ఇది సీపీయం పార్టీ మహిళా సంఘాల కుట్ర**

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎఎసీ కాలనీలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మదర్థెరిస్సా సమైఖ్యకు చెందిన డ్వాక్రా గ్రూపు గ్రామదీపిక ఎడారి సంధ్య మాట్లాడుతూ .. నాపై వార్త సంచికలలో వచ్చిన కథనాలలో వాస్తవం లేదని, నేను డ్వాక్రా గ్రూపు సభ్యులకు ఎటువంటి టోకరా పెట్టలేదని, నాపై వచ్చిన ఆరోపణలన్ని అవాస్తవాలని పేర్కొన్నారు. డ్వాక్రా గ్రూపు ద్వారా ప్రభుత్వాలు అప్పుగా ప్రకటించిన గెదెలను గ్రూపులోని 10 మంది సభ్యులు తీసుకున్నామని, ఒక్కొక్క గేదె రూ.83,500ల చొప్పున 10 మంది సభ్యులకు 10 గేదెలు రూ.8.35 లక్షల లోన్ తీసుకుని గేదెలు కొనుగోలు చేశామని, అట్టి గేదెలను కొనుగోలు చేసిన తరువాత గ్రూప్ సభ్యులు తమకు వద్దని, మేము భరించలేమని చేతులెత్తేయడంతో పూర్తి బాధ్యత తన మీదే పడ్డదని, అట్టి గేదెల బాధ్యత కొద్దిరోజుల పాటు తీసుకుని నిర్వహించానని, గేదెలు బక్కచిక్కిపోవడంతో గుర్తులేని పరిస్థితుల్లో వాటిని ఒక్కొక్కటి రూ.30వేల చొప్పున అమ్మి రూ.3లక్షలు గ్రూపు తరుపున బ్యాంకులో జమ చేశానని తెలియజేశారు. మిగిలిన బాకీ వాయిదాల పద్దతిలో తీరుస్తానని



బ్యాంకు అధికారులకు తెలియజేశానని తెలిపారు. తన భర్త అనారోగ్యం పాలవ్వడంతో తన ఇంటిని ప్రైవేటు వ్యక్తుల వద్ద తాకట్లు పెట్టి రూ.6లక్షలు అప్పు తీసుకున్నానని, అట్టి అప్పు తక్షణమే తీర్చమని వారు ఒత్తిడి చేయడంతో గత్యంతరం లేక పెద్దమనుషులను ఆశ్రయించి న్యాయం చేయమని కోరానని, దీనిపై సీపీయం మహిళా సంఘం వారు ఎటువంటి సమస్య పరిష్కారాలైన మేమే చేయాలని, వేరే వాళ్ళని మీరు ఆశ్రయిస్తే మేము సహించమని, నాపై కక్ష్య కట్టి కావాలనే అసత్యపు ప్రచారాలు చేస్తూ వార్తకథనాలు రాయిస్తున్నారని ఆరోపించారు. నా వ్యక్తిగత సమస్యను డ్వాక్రా గ్రూపులకు ఆపాదించి నా, నాకుటుంబసభ్యుల పరువుకు నష్టం వాటిల్లేటట్లు ప్రవర్తించడం, వార్త కథనాలు రాయడం సమంజసం కాదని తెలియజేశారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో మహిళా సంఘం సభ్యులపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశానని, పోలీసు విచారణలో నిజనిజాలు బయటకు వస్తాయని తెలియజేశారు.

# ఆనందోత్సాహాల నడుమ దీపావళి

**-పర్ణశాలలో**

**మూలవరులకు అభిషేకాలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలంలో ప్రజలు ఆనందోత్సాహాల నడుమ పర్వదినాన్ని జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో దీపాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. చిన్నారులు, టపాసులు, మతాబీలు, కాకరపువ్వోతులు కాల్చి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో నరకచతుర్ధశి దీపావళిని పురస్కరించుకుని మూలవరులకు పంచామృతాలతో అభిషేకాలు, ఉత్సవమూర్తులకు స్నాపనం నిర్వహించారు. శ్రీస్వామివారి సన్నిధానంలో విశ్వక్సేనపూజ, పుణ్యా





హవచనం, దీపోత్సాహం తదితర కార్యక్రమాలను సోమవారం ఉదయం 5 గంటల నుండి నిర్వహించారు. సాయం కాలం శ్రీస్వామి వారి తిరువీధి సేవ అంగరంగవైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అదిక సంఖ్యలో భక్తులు, పర్ణశాల గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఈ నెల 28న ధర్నాను జయప్రదం చేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్25:*



మధ్యాహ్నం భోజనం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న హైదారాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం సాంబాయిగూడెం గ్రామంలో మధ్యాహ్నం భోజన వర్కర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ నెల నుంచి చెల్లిస్తామన్న గౌరవ వేతనం ఇప్పటి వరకు అమలు కాలేదని మధ్యాహ్నం భోజన వర్కర్లకు ప్రతి నెల బిల్లులు సక్రమంగా చెల్లించడంలేదని, ప్రతి నెల బిల్లులు రాక వర్కర్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ నెల 28న ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాలో మధ్యాహ్నం భోజనం వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## న్యాయం చేయాలంటూ టవర్‌ఎక్కి హల్‌చల్ చేసిన రైతు

*మణుగూరు రూరల్,అక్టోబర్ 25 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రామానుజవరం గ్రామ పంచాయితీ అయోధ్యనగర్‌కు చెందిన రైతు బొడ్డు వీరస్వామి మంగళవారం సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని గంట సేపు టవర్‌పై హల్ చల్ చేశాడు. రైతు వీరసా ్వమి తెలిపిన వివరాల ప్రకారం.. రెండు ఎకరాల 20 గుంటల తన సొంత భూమిని బిటిపిఎస్ రైల్వేలైన్ నిర్వాసితుల ఇండ్ల నిర్మాణం కోసం తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సంబంధిత రెవిన్యూ అధికారులు తన భూమిని తీసుకుని చదును చేసుకుంటున్నారని సంబంధిత అధికారులకు ఎంత చెప్పిన పట్టించుకోవటం లేదని తనకు న్యాయం కావాలి అంటూ సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి పూనుకున్నాడు. ఘటన స్థలానికి చేరు కున్న సిఐ. ముత్యం రమేష్ రైతును సముదాయించడంతో కిందకు దిగాడు.

## దానధర్మ ట్రస్టు దస్తులు పంపిణీ

*అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్25:*

మండలంలోని కుమ్మరిగూడెం వద్ద వలస ఆదివాసీల కుటుంబాలకు దానధర్మ ట్రస్టు అధ్యక్షురాలు గంట రాధ ఆధ్వర్యంలో సోమవారం దుస్తులు, దీపావళి టపాసులు అందజేశారు. దీపావళి పండుగ సందర్భంగా నిరుపేద వలస ఆదివాసీ 35 కుటుంబాల వారికి దుస్తులు, టపాకులు పంచిపెట్టినట్లు ట్రస్టు నిర్వాహకురాలు గంట రాధ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పాయం భద్రయ్య, సత్యనారాయణ, ఆశా వర్కర్ రమాదేవి, ట్రస్టు సభ్యులు జట్టి సరోజిని, చిమిడి లక్ష్మి, గంట మంజూల, కర్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# స్నేహ పూర్వక సంబంధాలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలి

**మణుగూరు ఏరియా**

**టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు**

**వి.ప్రభాకర్‌రావు**



*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్25:*
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేసే కార్మికులతో అధికారులు స్నేహ పూర్వక సంబంధాలు కొనసాగేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కొంత మంది అధికారులు కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన మంగళవారం పీకే ఓసీ గనిని సందర్శించి అక్కడ విదులు నిర్వహిస్తున్న కార్మికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న కార్మికులకు అధికారుల నుంచి వేధింపులు ఎక్కువగా ఉన్నాయని ఏదో ఒక విధంగా కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని కార్మికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ అధికారులు సంస్థ పురోభివృద్ధికి పాటు పడాలన్నారు. కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే సహించేది లేదన్నారు. ఈ సమస్యను వెంటనే యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు అబ్దుల్ రవూఫ్, సీహెచ్ వెంకటేశ్వరరెడ్డి, సీహెచ్ అశోక్ పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో జడ్పీటీసీ పోశం నర్సింహారావు తనిఖీ

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్25:*
మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిలో భాగంగా ప్రత్యేకంగా ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు కోసం ఇచ్చిన సామాగ్రిని మంగళవారం మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సి ంహారావు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధి కోసం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు సహకారంతో ఆసుపత్రికి అవసరమైన సామాగ్రిని తీసుకురావడంతోపాటు ఆసుపత్రి అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఇప్పటికే ఆక్సీజన్ ప్లాంట్‌కు ప్రత్యేకంగా ట్రాన్స్‌ఫార్మర్, భోజన వసతి వంటి మౌళిక సదుపాయాల కల్పనలో దృష్టి పెట్టిన ప్రభుత్వ విప్ రేగా కాంతరావు ఆసుపత్రి రూపురేఖలు మార్చేందుకు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. అతి త్వరలోనే ఆపరేషన్ థియేటర్ ప్రారంభం కానున్నదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వర్‌రావు, కో-ఆప్షన్ సభ్యులు జావీద్ పాషా, బోశెట్టి రవి, శ్రీను, రంజిత్ పాల్గొన్నారు.



## 35గొత్తికోయ కుటుంబాలకు దుస్తులు,టపాసులు పంపిణీ

*అశ్వాపురం,అక్టోబర్25,ప్రభాతవార్త.*
దీపావళి సందర్భంగా దానధర ్మ ట్రస్ట్ నిర్వాహకులు గంట రాధాకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం అమ్మగారిపల్లి పంచాయితీలోని కుమ్మరిగూడెంలో గత 35యేండ్లుగా నివాసం వుంటున్న 35 గొత్తికోయల కుటుంబాలకు నూతన దుస్తులు,టపాసులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ దీపావళి సందర్భంగా నిరుపేదల మనసులో ఆనందం నింపేందుకు తాము ఈ కార్యక్రమం చేపట్టి నట్లు తెలిపారు. అమ్మగారిపల్లి, బట్టీల గుంపు సర్పంచ్‌లు పాయం భద్రయ్య,బట్టా సత్య న ారాయణ, దానధర్మ ట్రస్ట్ సభ్యులు జెట్టి సరోజిని, చీమిడి లక్ష్మి,గంట మంజుల,కర్రి రమేష్, గ్రామస్తులు సప్కా వీరయ్య,కుంజా శ్రీనివాసరావు, దుర్గారావు, ఆశావర్కర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28వరకు (దోస్త్)డిగ్రీ ప్రవేశాలకు చివరి అవకాశం

*అశ్వాపురం,అక్టోబర్25,ప్రభాతవార్త.*
ఇంటర్మీడియట్,పాలిటెక్నిక్,డిప్లోమా తత్స మాన అర్హతలు కలిగిన విద్యార్థులు డిగ్రీలో జాయిన్ కావాలనుకుంటే వెంటనే మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సంప్రదించాలని కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ బి శ్రీనివాస్ సోమవారం పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ నెల 28వరకు అవకాశం వున్నట్లు తెలిపారు.
ప్రవేశం కొరకు ఒరిజినల్ మెమోలు,టీసీ,ఆదాయ,కుల ధృవీకరణ పత్రాలు,6నుండి 10వ తరగతివరకు స్టడీ సర్టిఫికెట్లు,ఆధార్ కార్డు తీసుకొని రావాలని తెలిపారు.ఆధార్ కార్డు మొబైల్‌కు లింక్ తప్పనిసరిగా లింక్ అయి వుండాలని,మణుగూరు డీగ్రీ కళాశాలలో దోస్త్ కో ఆర్డినేటర్ ఎస్ రమేష్‌బాబును సంప్రదించి ప్రవేశం పొందవచ్చని తెలిపారు.

# ఈపీ టెక్నీషియన్ల బదిలీ కౌన్సిలింగ్ నిర్వహించాలి

**మణుగూరు ఏరియా సీఐటీయూ**

**బ్రాంచి కార్యదర్శి వల్లూరి**

**వెంకటరత్నం**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్25:*
సింగరేణి సంస్థలో పని చేసే ఈపీ టెక్నీషియన్ల బదిలీ కౌన్సి లింగ్‌ను నిర్వహించాలని మణుగూరు ఏరియా సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి వల్లూరి వెంకటరత్నం అన్నారు. ఆయన మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో టీవీఎంవీ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనేక మంది ఈపీ టెక్నీషియన్లు 2019 నుంచి కౌన్సి లింగ్ లేకుండా పోస్టింగ్ తీసుకుని అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జూన్ నెలలో కౌన్సి లింగ్ కొరకు ధరఖాస్తులు ఆహ్వానించిన యాజమాన్యం ఇప్పటి వరకు ఆ ప్రక్రియ మొదలు పెట్టలేదన్నారు. యాజమాన్యం వెంటనే కౌన్సి లింగ్ నిర్వహించి వారి సొంత ఏరియాలకు వెళ్లే అవకాశం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో నందం ఈశ్వర్‌రావు, ఎం.లక్ష్మణ్‌రావు, విల్సన్‌రాజు, రాంమూర్తి, ప్రభాకర్‌రావు, శంకర్, సత్యనారాయణ, రమేష్, రవి, ముజాఫర్ తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి పట్టివేత



*పాల్వంచ క్రైం, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:*
పాల్వంచ పట్టణంలో సోమవారం సాయంత్రం జీసీసీ గోదాము వద్ద భద్రాచలం నుంచి కొత్తగూడెం వెళ్లే ప్రధాన రహదారిపై వాహన తనిఖీ చేస్తుండగా ఒక స్కోడా కార్‌లో డిక్కీలో 5 గంజాయి సంచులతో పట్టుబడ్డాయి. అతని వద్ద నుంచి 116 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఒరిస్సా నుంచి గంజాయిని కొనుక్కొని వస్తున్నాడని తెలిపాడు. వాహన తనిఖీల్లో పాల్వంచ టౌన్ ఎస్సై నరేష్, ఎస్సై ప్రవీణ్‌కుమార్‌లు సిబ్బందితో పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లి గ్రామం చివ్వెంల మండలం పాండునాయక్ తండాకు చెందిన దారావత్ వంశీ పట్టుబడినట్లు తెలిపారు. వీటి విలువ రూ.23 లక్షలు ఉంటాయన్నారు. నింధితుడిని పాల్వంచ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## లంపి స్కీన్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



*కామేపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :*
లంపి స్కీన్ వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ జాటోత్ జాయ్‌లూసీ అన్నారు. లంపి స్కిన్ వ్యాధి నివారణకు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై మంగళవారం ముచ్చర్లలో ప్రచారం చేశారు. ఈ నెల 26న పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆద్వర్యంలో లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాలు పశువులకు వేయనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## సాతానిగూడెంలో యువతి అదృశ్యం

*కామేపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :*
యువతి అదృశ్యమైన సంఘటన కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి. యువతి (20) ఈ నెల 23న చర్చికి వెళ్ళి వస్తానని ఇంట్లో చేసి వెళ్ళి తిరిగి రాలేదు. దీంతో ఆమె ఆచూకి కోసం కుటుంబీకులు, బంధువులు గాలించిన ఆచూకీ లభించలేదు. దీంతో అదృశ్య సంఘటన వివరాలు పేర్కొంటూ స్దానిక పోలీసు స్టేషన్‌లో యువతి తండ్రి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు.




## 31 నుంచి విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

*ఇల్లెందు, ప్రభాతవార్త :*
సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా విజిలెన్స్ అవగాహన వారోత్స వాలను ఈనెల 31 నుంచి నవంబర్ 6 వరకు నిర్వహించబడతాయని తెలిపారు. అవినీతి రహి నవభారత దేశ నిర్మాణంలో భాగంగా సింగరేణిలో విజిలెన్స్ అవగాహనా వారోత్స వాలను నిర్వహిస్తున్నామని, 75 సంవత్స రాల స్వతంత్ర భాదత దేశం నిజాయితీతో సావ్వలంబన వెళుతుందని అనే నినాదంతో సింగరేణి ముందుకు వెలుతుందని, సింగరేణిలో అవినీతిని అరికట్టే విధంనలో భాగంగా నగదు రహిత విధానం, సీసీ కెమెరాలు, కార్యాలయాల్లో బయోమెట్రిక్ విధానలను ప్రవేశపెట్టామని తెలిపారు. అలాగే రిక్రూట్‌మెంట్, కొనుగోళ్లు, బొగ్గు రవాణా, కాంట్రాక్టులు మొదలైన వాటిలో ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా జరుగుటకై సంబంధిత విభాగముతో కలిసి సహకరిస్తుందన్నారు. ప్రతి ఉద్యోగిలో వ్యక్తిగతంటా, మార్పు రావాలని, తద్వారా సింగరేణిలో అవినీతిని అరికట్టేందుకు ప్రతి ఉద్యోగి దోహదపడాలని అన్నారు. వివిధ గనులు, విభాగాల్లోని ఉద్యోగులకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జేకే ఓసీ, కేవోసీ గనుల్లో మేనేజర్లు, అన్ని విభాగాల్లో విజిలెన్స్ వారోత్స వాలను ప్రారంభిస్తూ అధికారులు, ఉద్యోగులందరితో 31న మొదటి షిఫ్టులో పౌరుల సమగ్రతా ప్రతిజ్ఞ చేయిస్తారని జీఎం తెలిపారు.



# చెక్‌డ్యాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

*గార్ల, అక్టోబర్25 ప్రభాతవార్త:*
రాంపురం సమీపంలోని పాఖాల యేటి చెక్‌డ్యాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చపట్టి రహదారి సౌకర్యం కల్పించాలని పార్టిలకు అతీతంగా యువత ఆద్వర్యంలో రాంపురం గ్రామస్తులు పంచాయితీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ప్రతియేటా వర్షాకాలం మొదలైతే చాలు గార్ల, పట్టణాలకు వెళ్ళాలంటే సరియైన రహదారి సౌకర్యం లేక రాంపురం, మద్దివంచ పంచాయితీల పరిధి గిరిజన తండాల ప్రజలు అవస్థలు పడుతువస్తున్నారన్నారు. చెక్‌డ్యాం మీదుగా వెళ్త ప్రతియేటా ప్రమాదాలు జరుగుతు, వరదప్రమాదంలో చిక్కుకొని ప్రాణాలు కోల్పోయిన, కాపాడపడి ప్రాణాలను దక్కించుకున్న సంఘటనలు అనేకం జరుగుతున్నాయని, యేండ్లు గడుస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోవడం




లేదని ఆవేధన వ్యక్తం చేశారు. నిధులు మంజూరు అయినాయని, నమ్మించడానికి తూతూగా సర్వేలు చేపట్టి తెరాస ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతుందన్నారు. చెక్‌డ్యాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామసభలో తీర్మాణం చేయాలని పంచాయితీ కార్యదర్శి అజ్మీర కుమార్‌కి వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో రాంపురం, మద్దివంచ పంచాయితీలకు చె ందిన యువత జగదీష్, రాజేష్, సతీష్, వెంకటేష్, నిఖిల్, దుర్గా, వేణు, పవన్, లక్ష్మీనారాయణ, బిక్షపతి, సాయి, గ్రామస్తులు, తదితరులున్నారు.

## దీపావళి సంబురాలు చేసిన ఎమ్మెల్యే



*ఇల్లెందు, ప్రభాతవార్త :*
ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ దీపావళి సంబురాలను తన క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యకర్తలతో టపాసుల్ని కాల్చి పండుగ వేడుకల్ని ప్రారంభించారు. ఎక్కువ మంది నాయకులు, కార్యకర్తలు మునుగోడు ఎన్నికల ప్రచారానికి వెళ్లడంతో ఉన్న కార్యకర్తలు, నాయకులు వచ్చి వేడుకల్లో పాలుపంచుకున్నారు.

## ఎమ్మెల్యేకు బిఆర్ఎస్ నాయకుల దీపావళి శుభాకాంక్షలు

*గార్ల, అక్టోబర్25 ప్రభాతవార్త:*
మండల బిఆర్ఎస్ నాయకులు ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్,లను మర్యాదపూర్వకంగా కలుసుకొని దీపావలి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం బిఆర్ఎస్ మండల అద్యక్షులు, సొసైటి వైస్‌చైర్మన్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ఆద్వర్యంలో ఎమ్మెల్యేను కలుసుకొని పుష్పగుచ్చాలు అందించి, టపాసులు అందించి మర్యాదపూర్వకంగా ఆత్మీయంగా దీపావలి శుబాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమే చేతుల మీదుగా టపాసులు కాల్పించి స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అద్యక్షులు ధరావత్ సక్రు, మండలతెరాస మైనార్టి అద్యక్షులు షఫియుద్దిన్, తెలంగాణ యాదవమహసభ జిల్లా అద్యక్షులు సూత్రపు రాజు, తెరాస మండల



ఉపాద్యక్షులు ఎద్దులక్ష్మణ్, మండల యూత్ అద్యక్షులు కట్టారమేష్, పట్టణ అద్యక్షులు గాజుల గణేష్, పట్టణప్రదానకార్యదర్శి ఇస్లావత్ రావూజినాయక్, నాయకులు రెడ్డిమల్లఉమేష్, డిజెశ్రీను, లచ్చునాయక్, టిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు యాకూబ్‌పాష, తదితరులున్నారు.

## ఆలయానికి బల్లల వితరణ

*పరకాల, అక్టోబర్ 25, ప్రభాతవార్త*
పరకాల శ్రీ భవానీ కుంకుమేశ్వర దేవాలయానికి 13 స్టేజీ బల్లలను బిఆర్ఎస్ పట్టణ నాయకులు బట్టు రవి బహూకరించారు. మంగళవారం వీటికి సంబందించిన పరికరాలను ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, పూజారి సంపత్‌కుమార్‌శర్మలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, రేగూరి విజయపాల్‌రెడ్డి, పట్టణ అద్యక్షుడు మడికొండ శ్రీను, కౌన్సిలర్లు పాలకుర్తి గోపి, అడప రాము, ఏకు రాజు, డైరెక్టర్లు నక్క చిరంజీవి, పంచగిరి శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు దుంపేటి నాగరాజు, నాయకులు ఎండి. జలాలోద్దిన్, బొచ్చు వెంకటేష్, నల్లెల అనిల్, ఏకు ఈశ్వర్, దుప్పటి సుజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జోడోయాత్ర విజయవంతాన్ని కాంక్షిస్తూ దీపాలు

*గార్ల, అక్టోబర్25 ప్రభాతవార్త:*
దేశవ్యాప్తంగా కాంగ్రేస్ జాతీయ నాయకులు రాహుల్‌గాంధి చేపట్టిన భారత్ జోడోయాత్ర దిగ్విజయంగా పూర్తిచేసుకోవాలని కాంక్షిస్తు సీతంపేట ఎంపిటిసి, ఇల్లందు నియోజకవర్గ మహిళా నాయకురాలు గుండెబోయిన నాగమణి



దీపాలు వెలిగించి కోరుకున్నారు. దీపావలి పండుగ సందర్బంగా సోమవారం రాత్రి సీతంపేట గ్రామంలోని సొంతనివాసం ఆవరణంలో భారత్ జూడోయాత్ర అక్షరరూపంలో ప్రమీదలు వెలిగించి అభిమానాన్ని చాటుకున్నారు.

## నేడు కామేపల్లిలో సమగ్ర బాలల పరిరక్షణ సేవలపై సమావేశం

*కామేపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :*
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం 2గంటలకు సమగ్ర బాలల పరిరక్షణ సేవలు (ఐసీపీఎస్) కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ మంగళవారం తెలిపారు. ఈ సమావేశంలో ఐసీపీఎస్ కమిటీ సభ్యులతో పాటు అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్దల ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఆరు బయటే అమ్మకాలు-రెండో రోజూ నిబంధనలకు నీళ్ళు

**అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:**
ప్రతీ దీపావళి పండుగకు మందుగుండు సామగ్రి విక్రయాలు పరిపాటిగానే సాగుతుంటాయి. వాస్తవానికి ఈ రెండు రోజుల పాటు జరిగే లావాదేవీలు, లాభనష్టాల సంగతి జగమెరిగిన సత్యమే. మండల కేంద్రంలో ఈ ఏడాది 8దుకాణాలకు అనుమతులు ఇవ్వగా ఆ అనుమతులు కూడా మూడు రోజుల పాటు ఇస్తారని బుధవారం వరకూ తమకు అమ్ముకునే హక్కులు ఉన్నాయని దుకాణ దారులు రెండోరోజైన మంగళవారం కూడా యదావిధిగా అమ్మకాలు కొనసాగించారు. మూడు రోజుల పాటు నిబందనల మేరకు అమ్మకాలకు అనుమతులు మంజూరి చేసిన అధికారులు



స్థానికంగా పర్యవేక్షించిన సిబ్బందికి రెండో రోజు అమ్మకాల సమయంలో పాటించాల్సి న నిబంధనల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఏర్పాటు చేసుకున్న దుకాణ సముదాయంలోనే వీటిని విక్రయించాల్సి ఉండగా పండుగ మరుసటి రోజు విక్రయాలు కొనసాగిస్తున్న మూడు విక్రయ దారులు ఏకంగా ఆరుబయటే ఈ విక్రయాలను కొనసాగించడం గమనార్హం. ఇదిలా ఉంటే రెండో రోజు వ్యాపార విక్రయాలను కొనసాగిస్తున్న వ్యాపారస్థులు ఈ విషయాన్ని ఫైర్ సిబ్బందికి తెలియ జేశారా లేదా.. తెలియజేసినప్పటికి ఎలాంటి చర్యలు చేపట్టక పోవడం వెనుక కారణాలు ఏమిటోనని కొందరు పెదవి విరుస్తున్నారు. ఆరు బయట విక్రయాలలో జరగరాని సంఘటన ఏదైనా జరిగితే బాధ్యులు ఎవరని మూడు రోజుల విక్రయాలకు అనుమతులు ఇచ్చిన ఉన్నతాధికారులు పర్యవేక్షకులకు ఉత్తర్వులు జారీ చేయలేదా అని నిలదీస్తున్నారు.




## ఘనంగా దీపావళి వేడుకలు



**దమ్మపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త**
దీపావళి పర్వదిన వేడుకలను సోమవారం దమ్మపేట మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని పలు దేవాలయాల్లో భక్తులు విశేష పూజలు జరిపారు. వ్యాపారులు లక్ష్మిపూజలను ఘనంగా నిర్వహించారు. గృహాల్లో వివిద రకాల పిండివంటలను తయారు చేసి అమ్మవారికి నైవేద్యం పెట్టారు. సాయంత్రం చిన్నారులు, పెద్దలు వివిధ రకాల బాణసంచా సామగ్రి కాల్చుతూ పండుగ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. పట్టణ పరిధిలోని గాయత్రీ ఆశ్రమంలో దీపావళి పర్వదినాన్ని పురష ్కరించుకొని గాయత్రీ ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రేమ్‌సుస్థిర మూర్తీజి ఆధ్వర్యంలో అమ్మవారిన శోబాయమానంగా అలంకరించి పూజా కార్యక్రమాలు జరిపారు. టపాసుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నప్పటికి ప్రజలు పలు రకాల సామగ్రిని కొనుగోలు చేయడం విశేషం.

# 'మనసునోడు'ని ఆదరించండి.!!

### దర్శకుడు వేల్పుల నాగేశ్వరరావు

**అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:**
మానవీయ జర్నలిజం ఆధారంగా ఖమ్మం జిల్లాలో జరిగిన ఒక యదార్ధ సంఘటనను ప్రచురింపచేసిన వార్త దిన పత్రికలోని కథనాన్ని ఆదర్శంగా తీసుకొని తెరకెక్కించిన మనసు న్నోడు" చిత్రాన్ని విజయవంతం చేయాలని ఆ చిత్ర దర్శకుడు వేల్పుల నాగేశ్వరరావు కోరారు. స్థానిక ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని కోదాడలో జరిగిన ఒక యదార్ధ సంఘునను కథనం ద్వారా మానవీయ



జర్నలిజాన్ని వ్యక్తపరుస్తూ ప్రచురింపచేసిన అంశాన్ని తాను పరిశీలించానని ఆ కథనంలోని అంశాన్ని నాటకం రూపంలో ప్రదర్శింపచేసి ఎంతోమందితో ప్రశంసలు పొందడం జరిగిందని ఇదే అంశాన్ని చిత్రం రూపంలో తెరకెక్కిస్తే సమాజంలో మార్పుకో రుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పలు రాష్ట్రాలలో చలనచిత్ర ప్రదర్శన పోటీలకు మనసున్నోడు చిత్రాన్ని పంపడం జరిగిందని అతి త్వరలోనే ఈ చిత్రాన్ని ఉమ్మడి తెలుగు రాష్ట్రా లో విడుదల చేయనున్నామని అన్నారు. ప్రజలంతా తమ కష్టాన్ని గుర్తించి చిత్రాన్ని విజయంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు చిత్రయూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు భారీగా కదలిరండి



**కామేపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**
వచ్చే డిసెంబర్ 5,6,7వ తేదీలలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 3వ మహాసభలు ఖమ్మంలో జరగనున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు తెలిపారు. మహాసభల్లో భాగంగా 5న ఎన్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కాలేజీ గ్రౌండ్‌లో మహా ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరనయ్ విజయన్ హాజరౌతురన్నారు. వ్యవసాయ కార్మికులు,శ్రామికులు తదితర వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కామేపల్లిలో మంగళవారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన పిలుపునిచ్చారను. సంబంధిత ప్రచార గోడపత్రాలను మపండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాదావత్ శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గి కృష్ణ, భాగం రామారావు, ఎల్ బావుసింగ్, బి రమణ, వీరన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రేపు ముచ్చర్ల లో ఉచిత పశువైద్య శిబిరం

**కామేపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**
కామేపల్లి మండలంలోని ముచ్చర్ల గ్రామంలో బుధవారం గ్రామంలోని పశువులకు పశువైద్య, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని మండల పశువైద్యాధికారి గోపికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లంపి స్కిన్ వ్యాధి నివారణ కొరకు టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. కావున గ్రామంలో ఉన్న పశువుల యజమానులు ఉచిత పశువైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కామేపల్లిలో ఘనంగా దీపావళి వేడుకలు



**కామేపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**
కామేపల్లి మండలంలో దీపావలి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి వేడుకలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. పండుగను పురస్కరించుకొని ఇండ్ల ముందు దీపాలను వెలిగించారు.



ఆనందోత్సాహంతో కుటుంబ సభ్యులతో కలిసి టపాసులను కాల్చారు. ఈ వేడుకల్లో కొమ్మినేపల్లి సర్పంచ్ మూడ్ దుర్గా జ్యోతి, మాజీ సర్పంచ్, టీఆర్ఎస్ నేత మూడ్ కృష్ణప్రసాద్, ముచ్చర్లలో జరిగిన వేడుకల్లో చల్లా తిరుమలరావు, వారి కుటుంబ సభ్యులు, మండల వాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత



**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**
అక్రమంగా గంజాయి తరలిస్తున్న యువకులను స్ధానిక పోలీస్‌లు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ బాలకృష్ణ నిందితులను, పట్టుబడిన సరుకును మీడియా ముందు హాజరుపరిచి వివరాలు తెలిపారు. ఎస్ఐ కిషోర్‌రెడ్డి స్థానిక ఫైర్ కాలనీ సమీపంలో వాహన తనిఖీలు చేస్తుండగా అనుమానస్పదంగా ముగ్గురు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వారిని పట్టుకొని తనిఖీ చేశారు. కాగా వారి వద్ద గల సంచిలో కేజిన్నర గంజాయిని గుర్తించడంతో వారిని పమ్మిడి మణికంఠ, రాకేష్ బాబు, చెన్ను అనిల్ కుమార్‌లను అదుపులోకి తీసుకొని విచారించారు. కాగా వీరు మరో ముగ్గురిని అనగా తుపాకుల నరిసింహ, పమ్మిడి వెంకటేష్, నాగరాజులతో కలిసి నెలరోజుల క్రితం సీలేరు ప్రాంతంలో గంజాయి కొనుక్కొని వచ్చి అశ్వారావుపేట ప్రాంతంలో అమ్ముతున్నట్లు గుర్తించారు. వారి వద్ద గంజాయి, సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని మరో ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారని వారిని కూడా పట్టుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజేష్‌కుమార్, సాయి కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిల్లుల చెల్లింపులలో ఆలస్యం

## -దిక్కుతోచని స్థితిలో సర్పంచ్‌లు -ఇలా అయితే పంచాయతీ అభివృద్ధి ఎలా..?



*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 25*

గ్రామ పంచాయతీలలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులు సంబంధిత పంచాయతీల సర్పంచ్‌లపై వత్తిడి తేవటంతో అప్పులు చేసి సర్పంచ్‌లు పనులు పూర్తిచేసినా గత 3 నెలలుగా బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో నేడు సర్పంచ్‌ల పరిస్థితి దయనీయంగా మారింది. గత 3 నెలలుగా పంచాయతీలకు రావాల్సిన ఇతరత్రా పైకం జమకాకపోవడం అభివృద్ధి పనులకు విఘాతం కలిగింది. సింగరేణి మండలం మేజర్, చిన్నపంచాయతీలో 41కి పైగా ఉన్నాయి. అయితే గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులలో భాగంగా అన్ని పంచాయతీలలో అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తయ్యాయి, ప్రతి నెల పంచాయతీలకు వచ్చే నిధులు ఆరంబంలో ఆశ జనకంగా ఉండటంతో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉత్సాహంగా పనులు చేపట్టి పూర్తిచేసారు. అయితే నేడు పంచాయతీలు కొనుగోలు చేసిన ట్రాక్టర్లు పంచాయతీలకు తలకుమించిన భారం అయ్యాయి. చిన్న పంచాయతీల పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. వాటికి 15వ ఆర్థిక సంఘం రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చే నిధులు తప్ప మరో అవకాశం లేదు. దీంతో వచ్చిన నిధులకు కొంతమేర ట్రాక్టర్ల నిర్వహణకు కేటాయించాల్సి రావటంతోపాటు మల్టివర్కర్లకు వేతనాలు ఇవ్వటం, పంచాయతీ అభివృద్ధి పనులపై ఆర్థికంగా ప్రభావం పడుతుంది. ట్రాక్టర్ల నిర్వహణ భారం అవుతూ కొనుగోలు కిస్తీలు చెల్లించటం, డిజీల్ వ్యయం, వర్కర్ల వేతనాలు ప్రతి నెలా తప్పనిసరి అవుతుంటుంది. ఇకపోతే పంచాయతీలకు సంబంధించి పూర్తిచేసిన పనుల బిల్లుల చెల్లింపుకు ట్రెజరీకి పంపిస్తే ఆలస్యం అవుతుండటం పంచాయతీ సర్పంచ్‌లకు ఇబ్బందికరంగా మారింది. దీనికి తోడు గత 5 నెలలుగా పంచాయతీలకు నెలవారి ఖాతాలలో జమ అయ్యే పైకంలో భారీగా కోతలు విధించారు మేజర్ పంచాయతీలకు రూ. లక్షా 10వేలు, చిన్న పంచాయతీలకు జనాభా ప్రాతిపదికన రూ. 30 వేల నుండి రూ. 70వేల మేర కోత విధించటంతో పంచాయతీల ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారింది. కొన్ని చిన్న పంచాయతీల పరిస్థితి అయితే నెలవారీ నిర్వహణ చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నాయి. పనులు పూర్తిచేయాలనే ఆతృతతో అప్పులు తీసుకవచ్చి పూర్తి చేసిన సర్పంచ్‌ల పరిస్థితి గందరగోళంగా మారింది. ట్రాక్టర్ నిర్వహణకు సంబంధించి ప్రభుత్వమే ప్రత్యేక నిధులు కేటాయించేలా చూడాలని పలువురు సర్పంచ్‌లు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సకాలంలో బిల్లుల చెల్లింపుతోపాటు ప్రారంభంలో పంచాయతీలకు విడుదల చేసిన నిధులను యధావిధిగా కొనసాగేలా నిర్ణయం తీసుకుంటే పంచాయతీల పరిస్థితి కొంతమేర మెరుగు అవుతుందని

# అంబరాన్ని అంటిన దీపావళి సంబరాలు

### -వ్యాపారుల ఇళ్లల్లో లక్ష్మీపూజలు

*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 25*

సింగరేణి మండలంలోని అన్ని ప్రాంతాలలో దీపావళి పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. దీపావళి రెండు రోజులు ఈ ప్రాంతంలో బారీగా వర్షం పడ్డా పండుగ రోజు మాత్రం వరుణదేవుడు కరుణించటంతో గ్రామాల్లో బాణాసంచా మోతలు దద్దరిల్లాయి. గత రెండేళ్లుగా దీపావళి సంబరాలపై ప్రభుత్వం నిబంధనలు విదించిన ఫలితంగా నేడు సడలింపులతో ప్రజలు అత్యంత ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు. కారేపల్లిలో వ్యాపారవేత్తలైన మార్వాడి కుటుంబాలు ఇళ్లముందు ప్రత్యేక దీపాల అలంకరణతో పాటు పూజలు చేసారు. సురేందర్ మణియార్ దంపతులు నిర్వహించిన లక్ష్మీపూజా వేడుకలను పూజారి సురేశ్ శర్మ నిర్వహించారు నరకచతుర్దశి సందర్భంగా జరుపుకునే దీపావళి



పండుగతో తమ ఇళ్లల్లో జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటూ ప్రజలు ఎంతో ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు ఉదయాన్నే లేచి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించుకోవడంతోపాటు తమ ఇళ్లకు వచ్చిన నూతన అల్లుళ్లకు దీపావళి కానుకలు అందజేసారు. కారేపల్లిలోగత కస్తూరిబా విద్యాలయంలో ప్రత్యేక అధికారి ఝాన్సీ సౌజన్య



ఆధ్వర్యంలో పిల్లలతో పాటు అధ్యాపక సిబ్బంది దీపావళి సంబురాలు జరుపుకున్నారు పలు కుటుంబాలలో ఎంతో పవిత్రమైన నోము పండుగను కుటుంబసభ్యులు, బంధువుల మధ్య ఆనందంగా జరుపుకున్నారు. వేడుకల ముగింపు సందర్బంగా రాత్రి సమయాల్లో బాణాసంచా , టపాసులు చప్పుళ్ల తో మారుమోగాయి.

# శాంతి నిలయంలో ఘనంగా దీపావళి సంబరాలు

*వైరా, అక్టోబర్25, ప్రభాతవార్త:*

దీపావళి పండుగను పురస్కరించుకొని మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయం నందు మంగళవారం ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత దీపావళి సంబరాలను ఘనంగా నిర్వహించారు. గుడిమెట్ల రజిత మానసిక వికలాంగ పిల్లలతో కలిసి క్రాకర్లు కాల్చుతూ వారికి ఆత్మవిశ్వాసాన్ని, ఆనందాన్ని కల్పించారు. అనంతరం అరటి పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత మాట్లాడుతూ శాంతి నిలయం లోని మానసిక వికలాంగుల మధ్య దీపావళి పండుగను జరుపుకోవడం చాలా ఆనందంఆ ఉందని, మానవసేవే మాధవసేవగా భావిస్తూ పండుగలను అనాథలు, దివ్యాంగుల మధ్య జరుపుకోవడం వలన వారు కూడా ఆనందంగా జీవిస్తారని, ప్రతిఒక్కరి జీవితంలో కష్టసుఖాలు



ఉంటాయని, వాటిని అధిగమించి సమాజానికి ఉపయోగపడే విధంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల మోహన్‌రావు, శాంతి నిలయం నిర్వాహకులు సిస్టర్ ఆల్ ఫీ, సిస్టర్ బిజిలి, సిస్టర్ మరియా, సిస్టర్ ప్రేమ, సిస్టర్ మేరి, సిస్టర్ రోసాలియా, సిస్టర్ కుమారి, విద్యార్ధులు సోను, కావ్య, ముత్తి, నాగమణి, మేఘన, అంబిక, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 25*



సింగరేణి మండలం గిద్దవారి గూడెంకు చెందిన పోలెబోయిన స్వామి మంగళవారం మృతి చెందగా సర్పంచ్‌లు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో గిద్దవారిగూడెం సర్పంచ్ జర్పల బోడెమ్మ, ఎర్రబోడు సర్పంచ్ కురసం సత్యనారాయణ, రేగులగూడెం సర్పంచ్ ఈసం అరుణ, కోమట్లగూడెం సర్పంచ్ బెజ్జా రాము, కాంగ్రెస్ నాయకులు కురసం సీతారాములు తదితరులు ఉన్నారు.

## వైరస్‌తో నష్టపోయిన రైతులు

### -ఎండిపోయిన వరిపోలాలు



*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 25*

సింగరేణి మండలం గాంధీనగరం, గాదెపాడు ఆయకట్టు రైతులు సాగుచేసిన వరిపోలాలకు వైరస్ తెగుళ్ల సోకి భారీగా నష్టపోయారు. ఈ ప్రాంతంలోని రైతులు కారేపల్లికి చెందిన ఒక విత్తనాల దుకాణం నుండి విత్తనాలు కొనుగోలు చేసి వరిపోలం సాగుచేసారు. ఈ ప్రాంతాల రైతులు భూపతిరాయ చెరువు కింద సుమారు 40 ఎకరాల్లో వరిపంట సాగుచేసారు. అయితే ఇటీవల కొన్ని రోజులుగా వరి పొలం ఎరుపుగా మారుతుండటంతో పలు రకాల మందులను పిచికారి చేసినా ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. ఇప్పటికే వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన సాగురైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పెట్టిన పెట్టుబడులు సైతం వచ్చే అవకాశాలు లేకుండా పోయాయి. బాదిత రైతు కరాన్టి భాస్కర్ మాట్లాడుతూ ఎకరానికి రూ. 20వేలకు పైగా పెట్టుబడులు పెట్టి వరిసాగు చేసామన్నారు. గత కొన్ని రోజులుగా వరిపోలానికి సంబందించి ఇంట వైరస్ సోకడంతో పూర్తిగా ఎండిపోయిందన్నారు దీనికి సంబందించి వ్యవసాయ శాఖ అధికారులకు పిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు.

## జాతీయ స్థాయి పోటీలకు డివిఎ విద్యార్ధులు

*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 25*



మాదారం డోలమైట్ టౌన్‌షిప్‌లో గల జవహర్ డిఎవి విద్యార్ధులు జాతీయ స్తాయి కీడ్రలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె ఫణికుమార్, పాఠశాల పిఇటి ఆర్ కృష్ణమూర్తి తెలిపారు. బివిఎల్ బానూరి డిఎవి పాఠశాలలో ఇటీవల నిర్వహించిన సౌత్ జోన్ లెవల్ పోటీలలో మాదారం జెడివిఎ పాఠశాల విద్యార్ధులు అత్యంత ప్రతిభ కనపరిచారు. 35 మంది విద్యార్ధులలో వివిధ క్రీడలలో పాల్గొనగా ప్రతిభ కనబరిచిన నలుగురు జి సాయిచరణ్ 200 మీటర్ల పరుగులో మొదటిస్తానం పొందగా , ఎల కార్తీక్, జి విష్ణు కబడ్డీ, ఎం ప్రహ్లాద్, ఖో ఆటలో విజేతలుగా నిలిచారన్నారు. అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్ధులను స్టీల్ ప్లాంటు హెచ్‌ఓడి మైన్స్ వై.కె గార్గ్, డోలమైట్ జనరల్ మేనేజర్ శివకుమార్ అభినందించి జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేసారు.

# మండలంలో తొలిమెట్టు కార్యక్రమం అమలుతీరు పరిశీలన



కల్లూరు,అక్టోబర్ 25, ప్రభాతవార్త

కల్లూరు మండలంలో తొలిమెట్టు కార్యక్రమం అమలుతీరును మండల పరిధిలోని ఎంపిపిఎస్ నారాయణపురం పాఠశాలలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. రవికుమార్, మండల విద్యాశాఖ అధికారి ఎస్. దామోదర ప్రసాద్‌లు మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంకు సంబంధించి ఉపాధ్యాయుల బోధనా ప్రణాళికలు, రిజిస్టర్‌లు పరిశీలించారు. పిల్లల ప్రగతిని పరిశీలించి, ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రంథాలయ పుస్తకాల రిజిస్టర్ నిర్వహణపై తగు సూచనలు, సలహాలు చేశారు. పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మన బడి పనుల ప్రగతి, మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వహణ తీరును పరిశీలించారు. గ్రామ పెద్దలు, దాతల సహకారంతో పాఠశాల విద్యార్ధులకు అందించే సౌకర్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో వంగా రామారావు, పొంగా శ్రీనివాసరెడ్డి, మామిడాల వెంకటేశ్వరరావులను జిల్లా, మండల అధికారులు పిరిశీలించారు. కార్యక్రమంలో సీఆర్‌పిలు ఐ. రవీంద్ర, ఎండి. ఆరిఫ్, బి. రాము, ఎస్ఎంసి చైర్మన్ కృష్ణకుమారి, హెచ్ఎం వంగా రామారావు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్‌లో పలు కుటుంబాలు చేరిక



తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 25

మండల పరిదిలోని అన్నారుగూడంలో ఆదివారం రాత్రి వివిద పార్టీలకు చెందిన పలు కుటుంబాల వారు టిఆర్ఎస్‌లో చేరారు. ముందుగా ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరం ఎంఎల్‌ఏ సండ్ర వెంకటవీరయ్య సారధ్యంలో శక్తివంచన లేకుండా పనిచేసి మరిన్ని సంక్షేమపథకాలు సహకారం చేసుకుని మండలాన్ని నియోజకవర్గంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా ఉంచుదామన్నారు. ఈ కార్యక్రమంలో బాలినేని దిలీప్‌కుమార్ మాట్లాడుతూ నిత్యం ప్రజల మద్యనే ఉంటూ ప్రజాక్షేమం కోసం పనిచేస్తున్న దొడ్డా శ్రీను నేతృత్వంలో పనిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెరాస గ్రామశాఖ అధ్యక్షులు కోవెల కృష్ణయ్య, మండల ఉపాధ్యక్షులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, రైతు సమన్వయ సమితి అద్యక్షులు దుగ్గినేని సత్యనారాయణ, మాజీ వార్డు సబ్యులు షేక్ హుస్సేన్ బేగ్, గ్రామ ఉపాధ్యక్షులు గొడ్ల ప్రభాకర్‌రావు, ఎస్సీ సెల అద్యక్షులు ఇసనపల్లి పిచ్చయ్య, బిసి నాయకులు తాళ్లూరి బుల్లిరాములు, పావురాల కిట్టయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ నాగు,ఇస్నపల్లి లోకయ్య,పెద్ద కృష్ణ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి



పరకాల, అక్టోబర్ 25, ప్రభాతవార్త

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని పరకాల తహసీల్దార్ జగన్మోహన్‌రెడ్డికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు పరకాల డివిజన్ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పరకాల డివిజన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమైందని ముఖ్యమంత్రి కేసిఆర్ స్వయంగా పలు సందర్భాల్లో తెలిపారని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని, ఇండ్ల స్థలాలు, ఇండ్లు కట్టిస్తామని హామి ఇచ్చారని పేర్కొన్నారు. 8 సంవత్సరాలు కావస్తున్న ఎలాంటి కార్యరూపం దాల్చలేదని పేర్కొన్నారు. అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలందించడానికి ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఈజెహెచ్ఎస్ పథకం ద్వారా హెల్త్ కార్డులు జారీ చేశారని అయితే ఆ పథకం ద్వారా వైద్య సేవలు అందలేదని అన్నారు. జర్నలిస్టుల నివాస స్థలాల గురించి అనేక దశాబ్దాలుగా పోరాడుతున్నామని అయినా ప్రభుత్వాల్లో కదలిక లేదని ఇటీవల సుప్రీం కోర్టు కూడా సానుకూల తీర్పును ఇచ్చిందన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. జర్నరలిస్టుల బందు పథకం జర్నలిస్టులకు అమలు చేయాలని కోరారు. ప్రభుత్వాన్ని ప్రజలకు వారధిగా జర్నలిస్టులు పని చేస్తున్నారని తెలిపారు. జర్నలిస్టులు విధి నిర్వాహణలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ ఎలాంటి జీతబత్యాలు లేకుండా పని చేస్తున్నారని చెప్పారు. ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు జీవిత భీమా అమలు చేస్తూ విధి నిర్వాహణలో మరణించిన జర్నలిస్టు కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. కొన్ని సంఘాలు ప్రకటణలకే పరిమితం అవుతున్నాయని టీయూడబ్ల్యూజే ఐజెయు నిరంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐజెయు జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం, సహాయ కార్యదర్శి గన్ను సంతోష్, కార్యవర్గ సభ్యులు గడ్డం బాలరాజు, అల్లె రామారావు, ఓదేలు, డివిజన్ నాయకులు చొల్లేటి సునేందర్, అంకేశ్వరవు ఐలయ్య, నేరేళ్ల పరుశురామ్, ఆర్ఎన్ రాములు, నారగాని రమేష్, యాదె రమేష్‌బాబు, రాజేందర్, బండి కుమార్, రగునాథ్, క్రాంతికుమార్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతి జన్మదిన వేడుకలు



పరకాల, అక్టోబర్ 25, ప్రభాతవార్త

శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి సతీమణి జ్యోతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చల్లా జ్యోతి ఆయురారోగ్యాలతో సంతోషాలతో నిండు నూరేళ్ల ఉండాలని ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటి చైర్మన్ సోదా అనితరామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు మడికొండ సంతప్‌కుమార్, అడుప రాము, పాలకుర్తి గోపి, ఏకు రాజు, శనిగరపు రజిని నవీన్, వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఎండి జలాలుద్దిన్, పిఎసిఎస్ చైర్మన్లు, వైస్ చైర్మన్ గుండెబోయిన నాగయ్య, నల్లెల లింగమూర్తి, చందుపట్ల రాజేందర్‌రెడ్డి, డైరెక్టర్లు నక్క చిరంజీవి, పంచగిరి శ్రీనివాస్ చేరపల్లి సునిత శంకర్, నాయకులు బొచ్చు వెంకటేష్, బొచ్చు జితేందర్, మేకల దేవయ్య, దుప్పటి సుజయ్‌రాణా, బండారి రాజు, ఎండి అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## పత్రికా సోదరులకు పొట్లపల్లి చిరుకానుక



పెనుబల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

దీపావళి సందర్భంగా మండల పత్రికా సోదరులకు పొట్లపల్లి వెంకటేశ్వరరావు టపాసులు, మిఠాయిలు అందజేసి, పత్రికా సోదరులకు వారి కుటుంబ సభ్యులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకు ఆర్టీసి కార్యక్రమం



కల్లూరు,అక్టోబర్ 25, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండిలో ప్రజల వద్దకు ఆర్టిసి కార్యక్రమానికి మేనేజర్ ఎస్. దేవదానం ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఆర్టిసీ ప్రయాణీకులకు అనేక సంక్షేమ పథకాలు ప్రజల సౌకర్యార్ధం ప్రవేశపెట్టిందన్నారు. విద్యార్ధులపై రాయితీపై బస్‌పాస్‌లు, దివ్యాంగులకు రాయితీలు, కిడ్నీ వ్యాధిగ్రస్థులకు ఇంటి నుంచి ఆసుపత్రి వరకు రాకపోకలకు ఉచిత ప్రయాణం, గర్భిణీ స్త్రీలకు ఆసుపత్రికి రాకపోకలకు సౌకర్యం, అనేక సౌకర్యాలు కల్పిస్తున్న ఆర్టిసిను ప్రజలు ఆదరించాలని, సుఖవంతమైన ప్రయాణాన్ని ఆర్టిసిలోనే చేయాలని కోరారు. గ్రామస్థుల సలహాలు, సూచనలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామ నర్సింహారెడ్డి, ట్రాఫిక్ ఇంఛార్జి రామ్‌రెడ్డి, ప్రముఖులు కేశ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ స్పెషల్ డ్రైవ్ అడ్మిషన్స్

కల్లూరు,అక్టోబర్ 25, ప్రభాతవార్త

తెలంగాణ ఓపెన్ టెన్త్ అడ్మిషన్స్ 2022-2023 సంవత్సరానికి గాను ప్రత్యేకమైన అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞాన్ విద్యానికేతన్ ప్రధానోపాధ్యాయులు ఎస్‌కె. ఇస్మాయిల్ తెలిపారు. నవంబర్ 1వ తేదీ నుండి ఐదో తేదీ వరకు ఈ అవకాశం ఉందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 99858 35115ను సంప్రదించాలని కోరారు.

## కోడి పందాల స్థావరాలపై దాడులు

కల్లూరు,అక్టోబర్ 25, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని కొత్త ఎర్రబోయినపల్లి గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం ఓ రహస్య ప్రాంతంలో కోడిపందాలు ఆడుతుండగా రహస్య సమాచారం మేరకు కల్లూరు ఎస్సై బి. కొండలరావు సిబ్బందితో దాడులు నిర్వహించి 12 మందిని అరెస్టు చేసి నాలుగు ద్విచక్ర వాహనాలు, రూ. 5,200, రెండు కోళ్ళు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. పేకాట, కోడిపందాలు లాంటి జూదాలు, అక్రమ రేషన్ రవాణా నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి వారినైనా వదిలేది లేదని వివరించారు.

## లక్ష్మీకాంతయ్యను పరామర్శించిన రాయల



తిరుమలాయపాలెం, అక్టోబర్ 25, ప్రభాతవార్త :

మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ గూడురు లక్ష్మీకాంతయ్యని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు పరామర్శించారు. కాకరవాయి గ్రామంలో ఆయన నివాసంలో లోఈ్మకాంతాను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, జాలకంటి సాగర్‌రెడ్డి, ఎన్ఎస్‌యు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు జి మోహన్, పాలేరు సేవాదళ్ కన్వీనర్ నాగరాజు, యూత్ కాంగ్రెస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజని యూత్ కాంగ్రెస్ మండల నాయకులు నాగుల్ మీరా, క్రిష్ణ, రమేషన, కాకరవాయి గ్రామ కాంగ్రెస్ నాయకులు గూడూరు ఉపేందర్, సుధాకర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## పోడుభూమిలో విత్తనాలు వేసిన జేఏసీ ఆదివాసీ నాయకులు



పాల్వంచ, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:

మండలంలోని పూసుగూడెం రెవెన్యూ సీతారాంపురం గ్రామంలో ఉన్న పోడుభూమి, ప్రభుత్వ భూమి 241, ఆర్‌వోఎఫ్ఆర్ వివాదాస్పద భూమిలో దుక్కిదున్ని విత్తనాలను జిల్లా , రాష్ట్ర జేఏసీ ఆదివాసీ నాయకులు, ప్రజలు వేశారు. కలెక్టర్, ఐటీడీఏ పీవోలకు ఫిర్యాదు చేయగా తాజాగా జిల్లా ఏడీ సర్వేయర్ సర్వే చేయడం జరిగిందని, కానీ రిపోర్టు రాకముందే సదరు ఆక్రమదారులు భూమిని దున్ని వ్యవసాయం చేసే ప్రయత్నం చేశారు. కానీ తమ సంఘం నాయకులు పలుమార్లు రెవెన్యూ అధికారులకు విన్నవించుకున్న గిరిజనేతరులు వినకుండా కార్పొరేట్ వ్యవసాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని, తాము కూడా రిపోర్టు వచ్చేంత వరకు వేచి ఉందామని చెప్పినా కానీ వారు మాత్రం వేచి ఉండక లేక దున్నే ప్రయత్నం చేశారు. అందుకే తాము విత్తనాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊకె ముక్తేశ్వరరావు, బాడిశ బిక్షం, ఆరెం ప్రశాంత్, వాసం రామకృష్ణ, సోయం చిన్నారి, సత్యనారాయణ, శెట్టిపల్లి రజని బాబు, కాక పృద్వీ రాజ్, కుర్సం రమేష్, శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, ఊకె పెద్దమ్మాయి, కుంజ రవి, కోండ్రు భాస్కర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగలా దీపావళి వేడుకలు

- ఏ ఇంట చూసినా సందడి
- ఎక్కడ చూసిన టపాకాయిల మోతలు
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దీపావళి సంబురాలు





మహబూబాబాద్, ప్రభాతవార్త:

గత సంవత్సరం కరోనా మహమ్మారి కారణంగా ప్రజలంతా దీపావళి వేడుకలను జరుపుకోకుండా ఉన్నారు. ఈ సంవత్సరం దీపావళి పండుగను పురస్కరించుకొని ప్రజలు గత కొన్ని రోజుల నుండి పండుగకు కావల్సిన సామాగ్రిని సమకూర్చుకొని బంధుమిత్రులను ఇంటికి పిలుచుకొని సోమవారం జరిగిన దీపావళి పండుగ వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దీపావళి సంబురాలను ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, ఇతర నాయకులు టపాకాయలు కాలుస్తూ కాకర పుల్లలను వెలిగిస్తూ సాయంకాలంలో క్యాంపు కార్యాలయం ముందు సంబురాలు జరుపుకున్నారు. అలాగే మండ పరిధిలోని వివిధ గ్రామాలలో సామాన్య ప్రజల నుండి స్థానిక ప్రజాప్రతినిధుల నుండి కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి పండుగ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. దీపావళి పండుగ సోమవారం రావడంతో శివుని పూజించే భక్తులు ఆయనకు భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు ఉండి పలు దేవాలయాలతో పాటు వారి నివాసాలలో శివునికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటి ముందు సాయంకాలంలో కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించి భక్తిని చాటుకున్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న మోడీ ప్రభుత్వం



మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

దేశంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిదన్నర సంవత్సరాల కాలంలో దేశాన్ని దోచి కార్పోరేట్ సంస్థలకు పెడుతుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డు ఈదులపూసపల్లిలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో చిన్నచిన్న దేశాలు ఆర్థికాభివృద్ధిలో ముందున్నాయని మన దేశం వెనుకబడటానికి కారణం బిజెపి మోడీ ప్రజా వ్యతిరేక ఆర్థిక విధానాలే కారణమన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేశారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాబోయే రోజుల్లో ఇలాంటి పాలనకు ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌని వెంకన్న, దుగ్గి లక్ష్మినారాయణ, ్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కందాళ



నేలకొండపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:

ఇటీవల మండ్రాజుపల్లి, కొరట్లగూడెం గ్రామాలలో మృతి చెందిన బొర్ర వెంకయ్య, గుండా వెంకట్రామయ్యల మృతిని పురస్కరించుకుని మంగళవారం శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ఆయా గ్రామాలలో పర్యటించి మృతుల కుటుంబాలను పరామర్శించారు. అంతకు ముందు మృతుల చిత్రపటంలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ్ల మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఎంపిపి వజ్జా రమ్య, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, మండ్రాజుపల్లి గ్రామ సర్పం నెల్లూరి అనురాధ, కొరట్లగూడెం మాజీ సర్పంచ్ డేగల మమత, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, బచ్చలకూరి శ్రీనివాసరావు, డేగల నర్సింహరావు పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు నిత్యావసర సరుకులు పంపిణీ



తిరుమలాయపాలెం,అక్టోబర్ 25, ప్రభాతవార్త :

నియోజకవర్గంలో పనిచేస్తున్న వీఆర్ఏలకు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి దీపావళి కానుక నిత్యావసర సరుకులు మంగళవారం పంపిణీ చేశారు. కొన్ని రోజులుగా వారి డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని సమ్మె చేసునతననన వీఆర్ఏలు తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డినీ కోరగా స్పందించి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో వీఆర్ఏలు వీధిలో చేరటం పట్ల ఎంతో సంతోషంతో వారికి దీపావళి కానుకగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి నిత్యావసర సరుకులు నియోజకవర్గంలో పనిచేస్తున్న సుమారు 170మంది వీఆర్ఏలకు రూ. 5లక్షల వ్యయంతో సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డికి వీఆర్ఏ సంఘం జిల్లా అద్యక్షుడు అబ్దుల్ అజీజ్, కందాళకి ఎంతో రుణపడి ఉన్నామని వారు అన్నారు.

## తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉపేందర్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో అనంతారం ప్రాంతానికి చెందిన బూర్ల ఉపేందర్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ వ్యవస్థాపకులు మేకల సమ్మయ్య, రాష్ట్ర అధ్యక్షులు సుతారి రమేష్‌లు మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అనంతరం ఉపేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం అందరి సహకారంతో తన వంతు కృషి చేస్తానన్నారు.

# సూర్యగ్రహణం సందర్భంగా పర్ణశాల దేవాలయం మూసివేత

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి అనుబంధ ఆలయమైన దుమ్ముగూడెం మండలం పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో మంగళవారం సూర్యగ్రహణం సందర్భంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7.30 గంటల వరకు ఆలయ తలుపులను దేవాదాయ శాఖ అధికారులు మూసివేశారు. మంగళవారం ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, స్వామివారి ఆరాధన,



బాలబోగనివేదన, 9 గంటలకు మధ్యాహ్న ఆరాధన, రాజభవన్ నివేదన నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7.30 గంటల వరకు ప్రధాన ఆలయం, తలుపులు మూసి వేశారు. తిరిగి సాయంత్రం 7.30 గంటల తరువాత ఆలయం శుభ్రపరిచి సంప్రోక్షణ, స్వామి వారి సాయంకాల ఆరాధన, ఆరగింపు తదితర కార్యక్రమాలను దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు నిర్వహించారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# చలి షురూ..

**కరకగూడెం,ప్రభాతవార్త:**

జిల్లాలో మొన్నటి వరకు ఉక్కపోత తో జనం ఉక్కిరి బిక్కిరయ్యారు. ప్రస్తుతం చలి తీవ్రత మొదలైంది. రెండు మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతున్నాయి. దీనికితోడు రాత్రి వేళ మంచుకూడా కురుస్తుంది. దీంతో ఉదయం 7 గంటల వరకు మంచు తెర తొలగడం లేదు. ఎటు చూసినా మంచు దుప్పటిగా పరుచుకుంటోంది. ఈ ఏడాది వర్షాలు అధికంగా కురవడంతో రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రాష్ట్రంలోనే అత్యల్పంగా జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదుఅవుతాయి. ఈ సారికూడా డిసెంబర్, జనవరిలో ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. కరకగూడెం మండలంలో మంగళవారం ఉదయం రోడ్డు కూడా కనిపించకుండా కురుస్తున్న మంచు, ఉదయం పాల వ్యాపారులు, పేపర్ బాయ్‌లు, పారిశుద్ధ్య కార్మికులు చలికి వణికి పోతున్నారు. ఏజెన్సీ, అటవీ ప్రాంతాల్లో చలి మరింతగా పెరిగే అవకాశం ఉంది.

## అధిక సాంద్రత పత్తిని పరిశీలించిన అధికారులు

**జూలూరుపాడు, ప్రభాతవార్త:**

జిల్లా వ్యవసాయ అధికారి కొర్సా అభిమన్యుడు, టెక్నికల్ ఏడీఏ లాల్‌చంద్‌లు జూలూరుపాడు మండలంలో పర్యటించారు. అధిక సాంద్రత కలిగిన హెచ్‌డీపీఎస్ కాటన్ పత్తిని ఈ ఏడాది రైతులు సాగు చేయగా వాటిని పరిశీలించి సూచనలు చేశారు. ఈ ఏడాది రైతులు వేసిన ఆయిల్‌పామ్ మొక్కలను పరిశీలించి సూచనలు చేశారు. వారి వెంట ఏఈవో గోపికృష్ణ, ఏఈవో లావణ్య, టెక్నికల్ ఏవో దీపక్ ఆనంద్ పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల కుటుంబాలను పరామర్శించిన డీఎస్పీ

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా పోలీస్ అమరవీరుల కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు వెళ్లి పరామర్శించారు., పండ్లు అందించారు. ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని వారికి భరోసా కల్పించారు. చుంచుపల్లిలో నివాసం ఉంటున్న పోలీస్ అమరులైన కానిస్టేబుల్ చందన్‌కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు., అమరవీరుల కుటుంబాలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తమను



సంప్రదించవచ్చని అన్నారు. ఆయన వెంట చుంచుపల్లి ఎస్సై శ్రీనివాస్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఏర్పాట్లు

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రస్థాయి ఇంటర్ స్టేట్ జూనియర్ వాలీబాల్ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలకు వచ్చే క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జెడ్పీ వైస్‌చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఊకంటి గోపాలరావులు పరిశీలించి సూచనలు చేశారు. వారి వెంట గట్టు స్వామి, చీకటి కార్తీక్‌లు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులను పరామర్శించిన సిఐ

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పి డాక్టర్ జి.వినీత్ ఐపిఎస్ ఆదేశానుసారం భద్రాచలం ఏఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ సూచనల మేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా పోలీస్ అమరుల కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు సిఐ నాగరాజు సిబ్బందితో కలిసి వెళ్లి పండ్లు అందజేశారు. ఏమైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని వారికి భరోసా కల్పించారు. భద్రాచలంలో నివాసముంటున్న పోలీసు అమరవీరులైన ఎఎస్సై రామరావు, కానిస్టేబుల్ వీరయ్య, కుటుంబాలను మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా



సిఐ మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తమను సంప్రదించవచ్చని అన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాల ఫలితమే ప్రస్తుతం సమాజంలో మనం ప్రశాంతంగా జీవిస్తున్నామని, వారి త్యాగాలను ఎప్పటికి మరిచిపోకూడదని అన్నారు.

## కాంగ్రెస్ పట్టణ ఓబీసీ అధ్యక్షుడిగా బాణాల

**పాల్వంచ, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ ఓబీసీ అధ్యక్షుడిగా బాణాల నరసింహాచారి, మండల అధ్యక్షుడిగా కట్టా సోమయ్యలు నియమితులయ్యారు. టీపీసీసీ



మెంబర్ ఎడవల్లి కృష్ణ తన నివాసంలో వారిద్దరిని శాలువతో సన్మానించారు. పూల బొకేలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధిని కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతీ ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, కొండం వెంకన్నగౌడ్, బానోత్ బాలు నాయక్, వీరయ్య చౌదరి, బద్ది కిషోర్, సత్యానారాయణ, మురళి, వానపాకుల రాంబాబు, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, బండి సత్యనారాయణ, శెట్టిపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

## యువతరం పార్టీ జిల్లా, మండల కమిటీ ఎన్నిక

**పాల్వంచ, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:**

స్థానిక యువతరం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా బుడగం నాగేశ్వరరావు, పాల్వంచ మండల అధ్యక్షుడిగా దాసరి శివరామకృష్ణ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా తిరుపతమ్మ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యువతరం పార్టీ రాష్ట్రం అధ్యక్షుడు పోట్రు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ... తక్షణమే పాల్వంచ స్థానిక సంస్థల ఎన్నికలు జరిపేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు వంగా పవన్‌కుమార్, వాసిరెడ్డి దిలీప్, షేక్ జిలాని, షబ్బీర్, రాజు, చందర్‌లు పాల్గొన్నారు.

## మావోయిస్టుల చేతిలో హత్యకాబడిన ఇర్పా రాముడి భార్య ఆత్మహత్య

**చర్ల, ప్రభాతవార్త :**



చర్ల మండలంలోని కుర్నపల్లి గ్రామానికి చెందిన ఇర్పా కనకమ్మ (30) అనే గిరిజన మహిళ సోమవారం రాత్రి తన ఇంటిలో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. ఈమె మృతికి గల కారణాలను సీ.ఐ బి.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం .. కనకమ్మ భర్త ఇర్పా రాముడిని పోలీసు ఇన్‌ఫార్మర్ అనే అనుమానంతో నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన కొయ్యాడ సాంబయ్య అలియాస్ ఆజాద్ ఆదేశాల మేరకు స్థానిక దళసభ్యులు ఈ సంవత్సరం ఆగష్టు నెల 30వ తేదీన అర్ధరాత్రి ఇంటి నుండి అతన్ని బలవంతంగా బయటకు తీసుకుని వెళ్ళి అత్యంత క్రూరంగా హత్యచేశారని, ఇర్పా రాముడు ఉపసర్పంచ్‌గా విధులు నిర్వహిస్తున్నాడని, అమాయకుడైన తన భర్తను అన్యాయంగా హత్య చేయడం భరించలేని కనకమ్మ భర్త హత్య జరిగిన రోజు నుండి తీవ్ర మనస్థాపం చెంది గత రాత్రి తన ఇంట్లో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడిందని తెలిపారు. ఇలా నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ నాయకులు మరియు దళ సభ్యులు వీరిద్దరి మరణానికి కారణం అయ్యారని, మావోల అనాలోచిత చర్యల వలన వీరి ఇరువురు లాంటి అమాయకపు గిరిజనులు చాలా మంది మావోయిస్టు పార్టీ చేతిలో ప్రాణాలు కోల్పోతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రజలు నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ వారి చర్యలను గమనించి వారిని మీ గ్రామాల నుండి తరిమికొట్టాలని విజ్ఞప్తి చేశారు.

## ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

**పాల్వంచ, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:**

పాల్వంచ మండలం ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ పాల్వంచ మండలంలోని సూరారం గ్రామంలో క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనాదరాజు వెంకటపతిరాజు పోటీలను ప్రారంభించారు. ప్రతీ ఒక్కరికీ ఆరోగ్యపరంగా ఉపయోగపడతాయని, అందరూ ఐకమత్యంతో ఉండటానికి క్రీడలు ఎంతో అవసరమం అన్నారు. ఈ కార్యక్రమంలో మూడు టీములు మ్యాచ్‌లు ఆడాయి. వాటిలో రాజారావు టీము మొదటి బహుమతి



గెలుచుకుంది. రూ.3 వేలు బహుమతిని కొత్తగూడెం జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు మైలవరపు రామకృష్ణ అందించారు. రన్నర్ టీం వందన స్టూడియో రాముకి కొత్తగూడెం టౌన్ అధ్యక్షుడు అడివర్ల గణేష్‌కి రూ.3 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో పాలాది అప్పారావు, దుర్గా ప్రసాద్, నామా నరేష్, గంగిశెట్టి నరసింహారావు, ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.